



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 54, పేజీలు - 08

శనివారం, జూన్ 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## సంక్షోభం అంచున బీఆర్ఎస్

### - ఎమ్మెల్యేలంతా ఇతర పార్టీల్లోకి వెళ్లిపోతున్నారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితిలో అంతర్గతంగా అలజడి రేగుతోంది. ఊహించని విధంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో బీఆర్ఎస్ పడిపోయింది. ఆయన ఇంటి ముందు ధర్నా చేసేందుకు బాల్క సుమన్ నేతృత్వంలో కొంత మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. కానీ ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలిశారు. దీంతో పార్టీ నుంచి వలసలు చాలా పెద్ద స్థాయిలో ఉంటాయన్న అభిప్రాయం కలుగుతోంది.

**కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తున్న నేతలు**

పార్టీ ముఖ్య నేతలంతా ఇతర పార్టీల్లోకి క్యూ కడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లలో డిపాజిట్లు కూడా కోల్పోవడంతో చాలా మంది నేతలు రాజకీయ భవిష్యత్ పై ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి వారిపై ఒత్తిడి వస్తోంది.ప్రస్తుతం 35 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఇరవై మందిని పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. మిగతా వారిపై బీజేపీ వల విసురుతోంది. పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై ఈడీ దాడులు రాజకీయమేనని అనుకుంటున్నారు.

**కేసీఆర్ బుజ్జగింపులను పట్టించుకోని ఎమ్మెల్యేలు**

ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు బీఆర్ఎస్ హైకమాండ్ ప్రయత్నాలు చేస్తోంది. కొద్ది రోజుల కిందట నలుగురు ఎమ్మెల్యేలను కేసీఆర్ ఫామ్ హౌస్‌కు పిలిపించుకుని మాట్లాడారు. కానీ వారెవరూ పార్టీలో ఉండే అవకాశాలు కనిపించడం లేదు.
పార్టీ మారుతారని భావిస్తున్న మరికొంత మంది ఎమ్మెల్యేలతోనూ కేసీఆర్ మాట్లాడుతున్నారు. అయితే చాలా మంది స్పందించడం లేదు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సహా చాలా మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని అంటున్నారు.

**అసెంబ్లీ సమావేశాల నాటికి కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా లేకుండా చేస్తారా.?**

పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అసెంబ్లీ సమావేశం కాబోతోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవ్వాలని అనుకుంటున్నారు. అంతకు ముందే ఆయనకు ప్రతిపక్ష నేత హెూదా పోయేలా చేయాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ప్రయత్నిస్తోందని చెబుతున్నారు. . బీజేపీ కూడా ఎమ్మెల్యేలను ఆకర్షించి ప్రధాన ప్రతిపక్షంగా తామే వ్యవహరించాలని బీజేపీ అనుకుంటోందని అంటున్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమకలాకర్ ఇప్పటికే చర్చలు పూర్తి చేసినట్లుగా చెబుతున్నారు.ఎమ్మెల్యేలు కాకుండా ఇతర పార్టీ ముఖ్య నేతలు కూడా వలస బాటలో ఉండటం బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేదే. ఈ సంక్షోభాన్ని కేసీఆర్ ఆపగలుగుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల వరకూ బలంగా ఉన్న బీఆర్ఎస్ ఆ ఎన్నికల్లో ఓడిపోవడంతో పరిస్థితి ఒక్క సారిగా తిరగబడింది. ఇతర రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రణాళికలు వేసుకుంటే ఒక్క ఓటమితో సొంత రాష్ట్రంలో పార్టీ నేతల్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్న ఆందోళన బీఆర్ఎస్ నేతల్లో వ్యక్తమవుతోంది.

## కేజ్రీవాల్‌కు షాక్

### - బెయిల్‌పై స్టే విధించిన ఢిల్లీ హైకోర్టు

- ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలకు జరిగినట్లు ఆరోపణలు
- సాధారణ బెయిల్ మంజూరు చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- తీర్పును వ్యతిరేకిస్తూ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, హస్తిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ లభించిన ఆనందం అంతలోనే ఆవిరయ్యింది. రౌజ్ అవెన్యూ కోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. కేజ్రీవాల్‌కు బెయిల్‌ను సవాల్ చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ని విచారించిన ఉన్నత న్యాయస్థానం.. కింది కోర్టు బెయిల్‌పై స్టే విధిస్తూ 6లో ▶

## పుట్టగొడుగుల్లా కన్వెన్షన్ హాళ్లు

8లో ▶

## రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

### - కటాఫ్ డేట్ వెల్లడించిన రేవంత్ రెడ్డి

- రాహుల్ గాంధీ రుణమాఫీపై మాట ఇచ్చారని గుర్తు చేసిన ముఖ్యమంత్రి
- కటాఫ్ తేదీ డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023గా నిర్ణయించినట్లు వెల్లడి
- రైతుభరోసా విధివిధానాలకు మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసినట్లు చెప్పిన సీఎం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మే 6, 2022న వరంగల్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో భాగంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీని అమలు చేయడానికి విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒకే దఫాలో రైతులకు 6లో ▶

## ఏపీలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

### - తొలుత సీఎం, తర్వాత డిప్యూటీ సీఎం ప్రమాణం

- శపథం నెరవేరిన వేళ సగర్వంగా అసెంబ్లీలోకి సీఎం చంద్రబాబు
- ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు
- గౌరవ సభకు స్వాగతం అంటూ నినాదాలు





**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో 2019 ఎన్నికల్లో 23 సీట్లకే పరిమితమైన టీడీపీకి అసెంబ్లీలో అప్పట్లో దినదిన గండంగా ఉండేది. 151 సీట్లలో బలంగా ఉన్న అప్పటి అధికార పక్షం వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎం జగన్ కూడా విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు టార్గెట్ గా రెచ్చిపోయేవారు. రాజకీయాల్లో అత్యంత సీనియర్ అయిన చంద్రబాబును ఏమాత్రం లెక్కచేయకుండా వ్యక్తిగత విమర్శలు చేసేవారు. సభా సంప్రదాయాలను తుంగలో తొక్కి అప్పట్లో అధికార పక్షం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ 6లో ▶

## డిప్యూటీ సీఎం ఆన్ ఫైర్

### - నిధుల మళ్లింపుపై అధికారులని ఆరా

- అసెంబ్లీ కమిటీ హాల్ లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష
- 15వ ఆర్థిక సంఘం నిధుల ప్రస్తావన తెచ్చిన పవన్
- స్థానిక సంస్థలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని ఆగ్రహం
- తనకు వివరాలు అందజేయాలని అధికారులకు ఆదేశాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మొదటిసారిగా ఎమ్మెల్యే హెూదాలో అసెంబ్లీలోకి అడుగుపెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. తొలిరోజే అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం పూర్తైన తర్వాత పవన్ కళ్యాణ్ సీజనల్ వ్యాధుల మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల గురించి పవన్ కళ్యాణ్ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వంలో మళ్లించడంపైనా ప్రశ్నించారు. అలాగే స్థానిక సంస్థలకు నిధుల కేటాయింపు ఎందుకు జరగలేదని వారిని నిలదీశారు. ఆర్థిక సంఘం, స్థానిక సంస్థల నిధులను ఏ మేరకు ఇతరత్రా వాటికి మళ్లించారో నివేదించాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే సీఎఫ్ఎంఎస్ అకౌంట్‌కు ఎన్ని నిధులు మళ్లించారనే దానిపైనా వివరాలు కోరారు. విజయవాడలో కలుషిత తాగునీటి సరఫరా అంశంపైనా పవన్ స్పందించారు. తాగునీటి సరఫరాలో తలెత్తిన లోపాలే 6లో ▶

## కవితకు లభించని ఊరట

### - మరో రెండు వారాలు కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడగించింది. కవిత కస్టడీ శుక్రవారంతో (జూన్ 21) ముగియడంతో వర్చువల్‌గా ఈడీ అధికారులు కోర్టు ముందు హాజరు పరిచారు. వాదనలు విన్న జడ్జి వచ్చే నెల 7 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువరించారు. ఇక ఇదే కేసులో అరెస్ట్ అయి 6లో ▶

## సింగరేణికి బొగ్గు గనుల బాధ్యత ఎవరిది.?

### - బీజేపీ, కాంగ్రెస్ మధ్య కొత్త పంచాయతీ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా వేలం వేలం వేసిన అంశంపై రాజకీయం ముదురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. సింగరేణికి ఉన్న గనులు త్వరలో తియపోతాయని ఆ తర్వాత గనులు లేకపోతే సంస్థ మనుగడ ఉండదని రాజకీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. అయితే కేంద్రం మాత్రం సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు గనుల్ని కూడా వేలం వేస్తోంది.ఈ వేలం ప్రక్రియను 6లో ▶

## ఎమ్మెల్యేగా జగన్ ప్రమాణం



**అమరావతి (ప్రశ్న న్యూస్)**వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయగా.. తరువాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి వెళ్లేముందు జగన్ శాసన సభ్యులకు నమస్కారం చేసుకుంటూ 6లో ▶

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం

### - రేవంత్ సమక్షంలో చేరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడగా ఇప్పుడు మరో సీనియర్ నేత కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ బీఆర్ఎస్‌ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి ఇంటికి సీఎం రేవంత్రెడ్డి వెళ్లారు. ఈ క్రమంలో పోచారాన్ని కాంగ్రెస్ పార్టీలోకి సీఎం రేవంత్రెడ్డి ఆహ్వానించారు. 6లో ▶

## తెలంగాణలో 'మహిళా శక్తి క్యాంటీన్లు' ప్రారంభం

### - ప్రారంభించిన మంత్రి సీతక్క, సీఎస్ శాంతికుమారి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంచలన నిర్ణయాలతో రేవంత్ రెడ్డి సర్కార్ తన మార్క్ చూపిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే రకరకాల పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుండగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల మేర కరెంట్ ఫ్రీ ఇస్తున్నారు. కాగా రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తాజాగా 6లో ▶

# అవసరం లేని చేరికలతో రిస్క్ చేస్తున్న రేవంత్

## - కాంగ్రెస్‌ను మరో బీఆర్ఎస్ చేస్తారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "రెండు సార్లు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలను కేసీఆర్ విలీనం చేసుకున్నాడు అయినా కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేకపోయారు కదా ఆయన పార్టీ ఎమ్మెల్యేలు మాకెందుకు ?" అని ఎన్నికల్లో గెలిచిన తర్వాత మీడియా ఇంటర్వ్యూల్లో తెలంగాణ సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారు. అప్పటికీ కాంగ్రెస్ నేతల ఆలోచనలు టిట్ ఫర్ టాట్ అనే దారిలో ఉన్నాయి. అంటే కేసీఆర్ రెండు సార్లు తమ ఎల్పీల్ని విలీనం చేసుకున్నారు కాబట్టి తాము కూడా ఈ సారి బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకోవాలని ఆ దిశగా రేవంత్ రాజకీయం చేయాలని కోరుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి కేసీఆర్ చేసిన తప్పుల్ని తాను చేయకూడదన్నట్లుగా పరిణితితో మాట్లాడారు. కానీ పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత సీన్ మారిపోయింది. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్ని చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్‌కు ఇప్పుడు ఉన్న ముప్పై ఐదు మంది ఎమ్మెల్యేల్లో కనీసం పదిహేను మందికి అసెంబ్లీ ఎన్నికలుక ముందు కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

### - కేసీఆర్ చేసింది అదే తప్పు

కేసీఆర్ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని పార్టీలోకి ఆకర్షించారు. అందు కోసం అధికార బలాన్ని ప్రయోగించారు. మనకు అవసరం లేదు కదా ఎందుకు అని అని అంటే వారు కాంగ్రెస్ లో ఉంటే ఏదో ఒకటి వాగుతూ ఉంటారు మన పార్టీలో చేర్చుకుంటే సైలెంట్ గా ఉంటారని సమాధానం చెప్పారని ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఓ సారి బహిరంగంగానే చెప్పారు. అంటే ప్రతిపక్ష నేతలు విమర్శలు చేయకుండా వారిని నిర్వీర్యం చేయడానికి తమ పార్టీలోకి కేసీఆర్ ఆహ్వానించేవారు. దీని వల్ల ఆయన పార్టీ ఎంత నష్టపోయిందో.. ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. పార్టీలో పెద్ద ఎత్తున గ్రూపులు పెరిగిపోయాయి. నేతలు ఒకరిపై ఒకరు ఆధిపత్య పోరాటం చేసుకుంటూ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారు. పొటెన్షియల్ లీడర్లు కొంత మందికి టిక్కెట్లు దక్కక కాంగ్రెస్ లో చేరిపోయి విజయం సాధించారు. అంటే కేసీఆర్ చేసిన చేరికల రాజకీయాలు కాంగ్రెస్ పార్టీని ఏ మాత్రం బలహీనం చేయకపోగా..రివర్స్ లో బీఆర్ఎస్‌కే మైనస్ అయ్యాయి.

### - ప్రభుత్వానికి ముప్పు లేకపోయిన ఆకర్ష్ ప్రయోగిస్తున్న రేవంత్

పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నేతలు బీజేపీ నేతలు ప్రభుత్వం ఎంత కాలం ఉంటుందో తెలియదని కామెంట్స్ చేశారు. కానీ అది మైండ్ గేమే. ఇప్పుడు రేవంత్ సర్కార్ కు వచ్చిన ముప్పేమీ లేదు. బీజేపీ పార్లమెంట్ సీట్లు కాంగ్రెస్ తో సమానంగా గెల్చుకుంది. కేంద్రంలో మిత్రపక్షాల అండతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ కాంగ్రెస్ సర్కార్ జోలికి అసలు రాదు. బీఆర్ఎస్‌కు అసలు అలాంటి అవకాశం కూడా లేదు. అయినా రేవంత్ ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు రెడీ అయిపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ 39 సీట్లు గెలిచింది. అయితే ఇందులో కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉన్న లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఉపఎన్నిక వచ్చింది. ఆ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది. సో సంఖ్య 38కి తగ్గింది. అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరంతా కాంగ్రెస్‌కు కలిశారు. అంటే ఎమ్మెల్యేల సంఖ్య 68కి చేరింది. బీఆర్ఎస్ కు ఇప్పుడు 35 మంది ఎమ్మెల్యేలు మిగిలారు. వీరిలో పదిహేను మంది వరకూ అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే కాంగ్రెస్ చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



### - అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు ప్రయత్నించిన వారే !

పార్టీలో చేరే వారంతా పూర్తిగా అధికారం అనే బెల్లముక్క చుట్టూ చీమలు, ఈగలుగా చేరేందుకు వస్తున్నవారే. ఎందుకంటే వారు ఇప్పటి వరకూ కాంగ్రెస్ ను ఓడించేందుకు పని చేశారు. పార్టీలో పదవులు లేదా ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు ఇంకా ఆర్థిక ప్రయోజనాలు ఆశించి చేరే వారు కూడా ఉంటున్నారు. ఇప్పుడు ఇలాంటి నేతలే రేవంత్ రెడ్డికి అతి పెద్ద సవాల్. తెలంగాణ ఎన్నికల్లో ఏటికి ఎదురీది గెలిచారు. ప్రస్తుతం పార్టీలో చేరుతున్న వారంతా కాగ్రెస్ పార్టీని ఓడించడానికి సర్వశక్తులు ఒడ్డిన వాళ్లే. కాంగ్రెస్‌కు భవిష్యత్ లేదని నమ్మిన వాళ్లే. బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఇలాంటి నేతలు కూడా కారణం. ఇప్పుడు గేట్లు ఎత్తి ఈ సమస్యను తన నెత్తి మీద వేసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ.

### - కాంగ్రెస్ క్యాడర్ లో అలజడి ఖాయం

పదేళ్లు పార్టీ కోసం కష్టపడిన వారు ఉన్నారు. దశాబ్దం పాటు పార్టీ కోసం కష్టపడిన వారు.. అసలు పార్టీకి భవిష్యత్తే ఉండదన్న భావన వచ్చినప్పటికీ పార్టీని వదిలి పెట్టని వారు ఉన్నారు. వారిలో చాలా మంది గ్రామ, మండల స్థాయిలోనే ఉన్నారు. నిజానికి కాంగ్రెస్ ఎప్పటికప్పుడు బలంగా ఉందన్న భావన రావడానికి లీడర్లు పోయినా క్యాడర్ పోలేదని అనుకోవడమే. బీఆర్ఎస్ నేతలంతా పోలోమని కాంగ్రెస్ లోకి వస్తే.. మరి వారికి అన్యాయం చేసినట్లే అవుతుంది. అందర్నీ గుర్తిస్తామని రేవంత్ చెబుతున్నారు. కానీ అది మాటల్లో అంత తేలిక కాదు.అయితే బీఆర్ఎస్ పార్టీని బలహీనం చేయవచ్చు అన్న వ్యూహంతోనే చేరికలను ప్రోత్సహిస్తున్నారని అనుకోవచ్చు. కానీ అది రివర్స్ కూడా అయ్యే అవకాశం ఉంది.త కేసీఆర్‌కు అలాగే అయింది. రేవంత్ ఈ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# ఏసీబీ వలలో చిక్కిన సూరారం సీఐ ఆకుల వెంకటేశం

**- లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన సీఐ**

**- భూకబ్జా కేసు విషయంలో రూ. 5 లక్షలు డిమాండ్**





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ప్రజావ్యవస్థను రక్షించాల్సిన పోలీసు అధికారులే కేసులలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకోవాలనే దురాశ రోజురోజుకు పెరిగిపోతుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆకుల వెంకటేశం ఏసీబి వలలో చిక్కాడు. ఆంటీ కరెప్షన్ బ్యూరో డీఎస్పి ఆనంద్ కుమార్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల పరిధి గాజులరామరం విలేజ్‌లో ఓ స్థలం వివాదంపై సాయిరాజ్ అనే వ్యక్తిపై భూకబ్జా కేసు నమోదు కాగా, ఆ కేసును తొలగించేందుకు సూరారం పోలీస్ స్టేషన్ సి.ఐ వెంకటేశం సాయిరాజ్‌ను రూ. 2 లక్షలు అడగగా సిఐకి ఆ డబ్బులు ముట్టజెప్పాడని, అనంతరం అదే భూమి విషయంలో సాయిరాజ్ నిర్మాణం చేసుకునేందుకు సి.ఐ వెంకటేశం మళ్ళీ రూ. 5 లక్షలు డిమాండ్ చేయగా సాయిరాజ్ ఏసీబి అధికారులకు సమాచారం అందించడంతో ఒక లక్ష రూపాయలను లంచంగా తీసుకుంటుండగా సీఐ వెంకటేశంను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు కేసు విచారణ చేపట్టామని, అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.

# లక్ష్మీనగర్‌లో బోర్‌వెల్స్ ప్రారంభించిన కేహెచ్ఆర్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, భౌరంపేట్ ఇందిరమ్మ గృహసముదాయం లక్ష్మి నగర్ కాలనీ, మసీద్ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్ననీటి సమస్యను కొలన్ హన్మంత్‌రెడ్డి దృష్టికి రాగా ఆయన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుకు విన్నవించగా స్పెషల్ డెవలప్ ఫండ్ క్రింద రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ క్రమంలో బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ, లక్ష్మి నగర్ కాలనీ, మసీద్ ప్రాంతాల్లో వేసిన 2 బోరెవెల్స్ ను కేహెచ్ఆర్ ప్రారంభించారు. అనంతరం కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన పూర్తిగా అవినీతిమయంగా మారిందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జివెందర్ రెడ్డి, పి.ఏ.సి మాజీ చైర్మన్ బెంబిడి మల్లారెడ్డి, 19వ వార్డ్ కౌన్సిలర్ నర్సరెడ్డి బాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏ-బ్లాక్ ఎస్సి సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, దళిత సంఘాల నాయకులు చింతకింది నారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, పెరిక శివ, నర్సింగ్ రావు, రాజు, వెంకటేష్, షరీఫ్, గౌస్ భాయ్, నయీమ్, రాజు, మహిళా నాయకురాళ్లు మధులత, కమలమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆయుధగారాన్ని పరిశీలించిన ఎస్పీ



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జిల్లా ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని విధులు నిర్వహించే వివిధ పోలీస్ విభాగాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఇందులో భాగంగా జిల్లా కార్యాలయములోని డిసిఆర్బీ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంతో పాటు ఆర్మ్స్ (ఆయుధగారం) సంబంధించిన అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది వారు నిర్వర్తిస్తున్న విధులను జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ ఏదైనా సమస్యతో వుంటే ఎప్పుడైనా తనను కలవవచ్చని అన్నారు. ఎస్పీ వెంట ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ఆర్.ఐ జనిమియా సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లిటిల్ హార్ట్స్ పాఠశాలలో యోగా దినోత్సవం వేడుకలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్పల్లి మెడికల్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ సాయి శరణ్య విద్యార్థిని విద్యార్థులతో వివిధ రకాలైన యోగాసనాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యోగా అనేది జీవితంలో ఒక భాగం ఆరోగ్యం కావాలంటే యోగాసనాలు వేయాల్సిందే యోగాసనాలు వేయడం మూలంగా శారీరకంగా మానసికంగా ప్రశాంతత లభిస్తుంది యోగ చేయడం వలన చిన్న చిన్న రోగాలు దరి చేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ హార్ట్ పాఠశాల కరస్పాండెంట్ బుక అల్లాడి శ్రీకాంత్,హెడ్ మాస్టర్ సాధన,డి మురళి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉపాధ్యాయులకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కార్యాలయాల సమూహం జగిత్యాలలో అంగన్వాడి ఉపాధ్యాయులకు జాతీయ నూతన విద్యా విధాన అనుసరించి తయారుచేసిన మూల్యాంకన పుస్తకాలపై అంగన్వాడీ టీచర్లకు సంపూర్ణ అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన అంశాలు అంగన్వాడీ కేంద్ర నిర్వహణ టీచర్ ఆయా కర్తవ్యాలు బడిబాట కార్యక్రమం పూర్వ ప్రాథమిక విద్య యొక్క కొత్త విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అంగన్వాడి విద్యార్థులకు మానసిక మరియు శారీరక అభివృద్ధి కొరకు రూపొందించిన విద్యా విధానాన్ని పాటిస్తూ రూపొందించిన సిలబస్ అనగా సృజనాత్మకత భాషా పరిచయం ఆటలు పాటలు సంభాషణ శాస్త్రీయ పరిజ్ఞానం మొదలగు విషయాలపై అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రామ్ బాబు గారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అనేది ఎంతో ప్రాధాన్యంతో కూడిందని అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో విద్యా ఆటలు పాటలతో పాటు సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని , అందరు అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలను పంపించాలని తెలియజేశారు అదేవిధంగా అంగనవాడి ఉపాధ్యాయులు మంచి నైపుణ్యంతో కూడిన విద్య బోదన తో అంగన్వాడి పిల్లల భవిష్యత్తును పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా సంక్షేమ అధికారి వాణి శ్రీ , కలెక్టర్ కార్యాలయం ఏవో హన్మంతరావు సిడిపివోలు వీర లక్ష్మి , నరసింగ రాణి , తిరుమల దేవి ,జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్ ,సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు , పోషణ్ అభియాన్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ధర్పల్లి నందు ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ధర్పల్లి( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ ధర్పల్లి నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.యోగ నిర్వహించడం ఒకరోజు మాత్రమే అనుకోవద్దు యోగా ప్రతిరోజు దినచర్యగా చేయాలి . యోగాలో ప్రాణమయమం అని కొన్ని సూత్రప్రాయంగా ఉన్నాయి అయితే పురాణాలలో దుర్యోధనుడు నీటిలో దాచుకుంటాడు అది యోగ వలెనే సాధ్యమైందని అంటారు ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి యోగాలో కూసుండి ఋషులు వందల సంవత్సరాల పొడవున లీనమై జీవించి ఉంటారు వారి మీద పుట్ట పెట్టిన భయపడకుండా అంటే యోగాలో ఉన్నవారు అలా ఉంటారు వారి మీద పుట్టలు పెట్టి పెరిగిపోతుంటాయి దీనికి అంతటికి కారణం యోగా నేననీ మన పూర్వీకులు తెలిపారు.పిఈటి కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు యోగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యత వివరించడం జరిగింది.

# ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.**

**గంజాయి రవాణా, విక్రయాలపై పూర్తిస్థాయిలో నిఘా.**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావు, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలు రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా పోకరిలా ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు షీ టీమ్ పనిచేస్తుందని తెలిపారు. మహిళల రక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. షీ టీం ఫోన్ నెంబర్( 8712670783) తెలిసేలా ఏర్పాటు చేశామని, ఆకతాయిలా వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు విద్యార్థినిలు నిర్భయంగా ముందుకు రావాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికపై పోలీస్ స్టేషన్ల వారీగా నిరంతరగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ నేరాలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణాపై పటిష్ట నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి బారిన పడిన యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరస్తులు కొత్త విధానాలు కొత్త మార్గాలను అనుసరిస్తూ ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తున్నారు వాటినీ అరికట్టేందుకు ప్రజలకు సైబర్ నేరాల నియంత్రణకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తుమన్నారు. జిల్లాలో అనుమతి లేకుండా ఫైనాన్స్ లు నిర్వహించిన,సామాన్యుల నుంచి అధిక వడ్డీ వసూలు చేసిన చట్టపరమైన చర్యలకు వెళ్తాం. వడ్డీ వ్యాపారులు వేధిస్తే బాధితులు నేరుగా సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.జిల్లా నుంచి గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలని, ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఏఎస్పి శివం ఉపాధ్యాయ్ ఉన్నారు.

## నీట్ నీట్ (యూజీ) పరీక్ష రాసిన
# విద్యార్థులకు న్యాయం చేయండి

**- జాతీయ సంచార జాతుల సంఘం**

**కన్వీనర్ న్యాయవాది గుండ్లపల్లి సత్యనారాయణ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో ప్రతిష్టాత్మక మెడికల్ విద్య కోసం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నీట్ పేపర్ లో అవకతవకలు జరిగాయి. ఈ పరీక్ష నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ వ్యవహరించిన తీరు కూడా పలు అనుమానాలకు తావు ఇస్తుంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు రోజున నీట్ ఫలితాలు విడుదల చేయడం, హర్యానాలో ఒకే సెంటర్ లో 08 మందికి టాప్ ర్యాంక్లు వచ్చాయి. మన తెలంగాణ రాష్ట్రంలో 7 లక్షలకు పైగా పరీక్షలు రాసిన విద్యార్థులు ఇక్కడ కూడా చాలా మంది విద్యార్థులు నష్టపోతున్నారు. గ్రేస్ మార్కులు పేరుతో ఎంత సమయం విద్యార్థులు లేట్ గా విద్యార్థులు పరీక్ష రాసారో అంతే మార్కులు ఇచ్చారు. అందుకే నీట్ పరీక్ష అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలన్నారు. పరీక్షల లీకేజీని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆపలేక పోతున్నదన్నారు. ఇప్పటికే పేపర్ లీకేజీ పై బీహార్ ,హర్యానా పలు రాష్ట్రాలలో కేసులు నమోదు అయినవి ,కేంద్ర విద్యాశాఖ నీట్ పరీక్షను క్యాన్సిల్ చేశారు. ఇక నీట్ పరీక్షపై ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియడం లేదన్నారు. ప్రభుత్వం తీరుతో విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగా తయారయిందని మండిపడ్డారు. నీట్ పరీక్ష నిర్వహణలో వ్యవస్థాపరమైన లోపాలు కనిపిస్తున్నాయన్నారు. చేయని తప్పులకు విద్యార్థులను శిక్షించినట్లవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో పరీక్షకు ఒక్కో నిబంధన సరికాదన్నారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. లీకేజీ వ్యవహారంలో విద్యార్థులు రోడ్ల పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారన్నారు.

## శేరిలింగంపల్లి లో ఘనంగా జయశంకర్ వర్ధంతి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్లోని జయశంకర్ సర్కిల్ వద్ద జయశంకర్ వర్ధంతి కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు కొండల రెడ్డి, శ్రీనివాస్ రాజ్, కృష్ణ రెడ్డి, భేరి రామ్ చందర్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వార్డ్ మెంబర్ రాంబాబు సీనియర్ నాయకులు గోవింద్ చారీ, పద్మా రావు, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్,యాదగిరి, రమేష్, మహేందర్, నయీమ్, వెంకట్ రెడ్డి, సుభాష్,శేఖర్, నర్సింహా, సత్యనారాయణ,అజీమ్,రహీమ్, రవికిరణ్, లవ కుమార్, సత్యనారాయణ మూర్తి, రంజిత్,నటరాజ్, యాదగిరి, కుటుంబ రావు, జమ్మయ్య, తుకారామ్,మహేష్ చారీ,శ్రీనివాస్, అలీం,దానయ్య, శ్రీనివాస్, మహిళా నాయకురాళ్లు భాగ్య లక్ష్మి,సౌజన్య, కుమారి,సుధారాణి, కళ్యాణి, రోజా రాణి,శశికళ, రమాదేవి,సుజాత, స్వరూప, సుజాత, జయమ్మ, రాములమ్మ, ముంతాజ్ బేగం, దివ్య, నిరూప,తదితరులు పాల్గొన్నారు.

## బైక్ రేసింగ్ రేసింగ్కు పాల్పడుతున్న నిందితులపై కేసు నమోదు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఇటీవల ఐటీ కారిడార్ లో బైక్ రేసింగ్ చేస్తున్న యువకులకు పోలీసులు చెక్ పెట్టారు. శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ లో టీహబ్ ప్రాంతంలో బైక్ రేసింగ్ నిర్వహిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ...తల్లిదండ్రులు పిల్లలపట్ల అప్రమత్తంగా ఉండాలని బైక్ రేసింగ్ లకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఇన్స్టాగ్రామ్ లో రేసింగ్ ఫోటోలు,వీడియోలు పెట్టె వారిపై నిఘా పెడతామని బైక్ రైడ్స్ చేసేవారిని ఆధారాలతో గుర్తించిన తరువాతే యాక్షన్ తీసుకుంటామన్నారు. వేగంగా వచ్చి పోలీసులను ఢీ కొడుతున్న వారిపై తీవ్రమైన చర్యలతోపాటు బైక్ రేసింగ్ పాల్పడేవారికి జైలుకు పంపిస్తామన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సారు వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణకు అహర్నిశలు కష్టపడి త్యాగాల పునాదుల మీద సైదాంతిక సిద్ధాంతాలను అనుసరించి తన కొనఊపిరి ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్ర తొలి, అడుగు మలిదశ వరకు ప్రాణాలను పణంగా పెట్టి ఆంధ్ర వాళ్ళ పెత్తనాన్ని తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిక్షణం అన్వేషించి నీళ్లలో నిధులలో నియామకాలలో జరిగినటువంటి అన్యాయాలను అప్పుడు కొనసాగిన ప్రభుత్వాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు వ్యక్తం చేసుకుంటూ రాజకీయ ప్రక్రియ ద్వారా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా చిన్న రాష్ట్రాల ఏర్పాటుకై తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, గోటికారి కిషన్, అజీమ్ ఖాన్, బూడిది శంకర్, బండారి ప్రసాద్ ,ఓడ్నాల శ్రీనివాస్, పోల్ శివ, సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, మూల పురుషోత్తం రెడ్డి, మూల సరోజన, కుడుదల వెంకన్న, నూకల బానయ్య, కొండ శంకర్, రామ్ రాజశేఖర్, మంథని సత్యం, మంథని శ్రీనివాస్, అక్కపాక సంపత్, నక్క శంకర్, ఎరుకల ప్రవీణ్ ,గుండు పాపారావు, వంగల తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఎస్ బిసి టీఎస్ఎల్ ప్రోత్సాహంతో సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన**

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో హెచ్ఎస్ బీసీ ఇండియా, ద సోషల్ ల్యాబ్, యునైటెడ్ వే ముంబై,వారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. సురక్షితమైన త్రాగునీరు ప్రజా ఆరోగ్యానికి మనుగడకు ఎంతో అవసరం అని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి డ్రింకింగ్ వాటర్ సౌకర్యం కల్పించినందుకు వారికి అభినందనలు తెలిపారు. మార్కెట్ సభ్యుల దాహార్తిని తీర్చేందుకు ఈ డ్రింకింగ్ ప్లాంట్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర మూర్తి స్వామి, కాశీ విశ్వానాధం ఆడారి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వీరేశం గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా ,అజీమ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్ ,సుభాష్, రవి, మార్కెట్ కమిటీ సభ్యులు బాబు జానీ, రషీద్ ,ప్రభాకర్ రెడ్డి, రాజు,శంకర్,లాల, మొయిస్, రాంచందర్, షేక్ దాదు, ఆంజనేయులు,శ్రీపాల్,షరీఫ్, దత్త రెడ్డి, ఖలీద్ ,దస్తగిర్, యునుస్, ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

## సుందరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

**డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** హత్నూర మండల కేంద్రంలో ఏరోక పండుగ సందర్భంగా శ్రీ సుందరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి ఈ సందర్భంగా సుందరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఏరువాక సందర్భంగా వర్షాలు బాగాపడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, టీపిసిసి రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, కర్ణకార్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ మహిళ అధ్యక్షులు సుజాత, ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత బండారి గంగాధర్, హత్నూర మండలం అధ్యక్షులు క్రిష్ణ ముధిరాజ్, హత్నూర మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం,యువజన కాంగ్రెస్ నాయకులు చార్ల సందీప్, శ్రీకాంత్, జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా జిల్లా యువజన అధ్యక్షులు దాడిగా నరేష్, అనిల్, నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని నర్సాపూర్ పట్టణంలో నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేసి అనంతరం మెదక్ జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమని నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి ఈ సంధర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. నీట్ పరీక్షని బాధ్యతగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం , ఎన్ టి ఏ విఫలమైయ్యాయి అన్నారు. జూన్ 14 నా విడుదల కావాల్సిన నీట్ పరీక్ష ఫలితాలు 10 రోజుల ముందే విడుదల చేశారంటేనే అర్థం చేసుకోవచ్చు అన్నారు.

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తోటి విచారణ జరిపించాలి డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించే వరకు పోరాటం చేస్తాము అని నీట్ పరీక్ష రద్దు చేయడం తో పాటు ఎన్ టి ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నీ రద్దు చేయాలి. నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన వారికి తగిన శిక్ష వేయాలి. యూజీసీ చైర్మన్ జగదీష్ కుమార్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సుహాసిని రెడ్డి, సుప్రభాత రావు, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ మహిళ అధ్యక్షులు సుజాత, పాపన్నపేట ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి అడ్వకేట్ జీవన్ రావు, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యుత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ వి ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ప్రతినిత్యం మన దైనందిక జీవితంలోయోగా చేయడం వల్ల శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయి. యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ, శ్రీ వశిష్ట యోగా కేంద్రం సంయుక్తంగా మెదక్ స్టేడియం లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు జ్యోతి ప్రజ్వలన కావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకుంటామని ఇందులో భాగంగా మన జిల్లాలో స్టేడియం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని చెప్పారు యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఆధ్యాత్మిక, ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని చెప్పారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు అనంతరం యోగా గురువు రవి నాయక్ ద్వారా యోగాలో ఉన్న అన్ని అంశాలను సాధన చేశారు యోగ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు , యోగా గురువులు రవి, దామోదర్ రెడ్డి , బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్ ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు , సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ఆనందం, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ కిరణ్ ఫుట్బాల్ ,అథ్లెటిక్స్ క్రీడాకారులు, సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు ,వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్ ఉద్యోగులు ఆయుష్ బృందం వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్స్ సమస్యలకు నిలయాలు

**- నాసిరకం భోజనం,రుచి లేని పప్పు**

**- ప్రభుత్వ బడుల లో నెలకొన్న దుస్థితి**

**కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్**

**సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి**





**తార్నాక (ప్రశ్న న్యూస్)** విచ్చలవిడిగా ఫీజుల పేరుతో పేద వర్గాల ప్రజల నెత్తురు తాగుతున్న ప్రైవేటు పాఠశాలల ఆగడాలను అరికట్టాలని సర్కార్ బడులను బలోపేతం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రభుత్వ బడుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా నేడు లాలపేటలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సిపిఐ శ్రేణులతో కలిసి సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి మాట్లాడుతూప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా సర్కార్ బడులు ఉన్నాయని స్కూల్ గావు అవి సమస్యలకు నిలయాలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్లో అందించే మధ్యాహ్న భోజనం అత్యంత నాసిరకమైనదని రుచి సుచి లేని పప్పు పెడుతున్నారని దీంతో అనేకమంది పిల్లలు పోషకాహార లోపానికి గురవుతున్నారని కావున ప్రభుత్వం ప్రభుత్వ బడులలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఆర్ ఓ వాటర్, ఏర్పాటు చేయాలని , పిల్లలకు సరిపడా తరగతి గదులను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సరిపడ తరగతి గదులు లేకపోవడంతో చాలామంది విద్యార్థులు అడ్మిషన్స్ దొరక్క ప్రైవేట్ వైపు మొగ్గు చెబుతున్నారు. అదేవిధంగా ఫీజుల పేరుతో విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ప్రవేట్ పాఠశాల ఆగడాలను కట్టడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమురెల్లి బాబు,గౌరీ నాగరాజ్, సయ్యద్ గౌస్, హుస్సేన్,వెంకట్ గౌడ్, రవికాంత్ అంబలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యేగా గెలిచిన చిర్రి బాలరాజు

**- శుక్రవారం స్పీకర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం**

**- మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి**

**సంబరాలు జరుపుకున్న జనసేన శ్రేణులు**



**పోలవరం(ప్రశ్న న్యూస్)** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ చేత శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన పోలవరం అసెంబ్లీ స్థానానికి జరిగిన సాధారణ ఎన్నికల్లో చిర్రి బాలరాజు తన ప్రత్యర్థి తెల్లం రాజ్యలక్ష్మిపై విజయం సాధించిన సంగతి తెలిసిందే ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగాను పోలవరం జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాంప్రసాద్, కురసం రమేష్, పసుపులేటి అనిల్, కుడుదాల శ్రీను, కిషోర్, నంగినీడి వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో యోగా దినోత్సవం

**- దేవస్థానం అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ**
**- దక్షిణమాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద ఈ ప్రత్యేక కార్యక్రమం**





**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి అర్చకస్వాములు, అధికారులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత ఒంగోలు నగరానికి చెందిన చిన్నారులు రాధా రమణి, వల్లెపు ధనశ్రీ గణపతి ప్రార్థన, సరస్వతి ప్రార్థన, శివస్తోత్రాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం శ్రీశైలప్రభ సంపాదకుడు డా. సి. అనిల్కుమార్ ప్రారంభ ప్రసంగం చేస్తూ విజ్ఞానానికి నిలయమైన మన భారతదేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుండి అభివృద్ధి చెందిన పలు శాస్త్రాలలో యోగశాస్త్రం కూడా ఒకటని అన్నారు. వాస్తవానికి యోగా అనేది మన సంస్కృతిలో అనాదిగా ఆచరణలో ఉన్నప్పటికీ పతంజలి మహర్షి దానిని సూత్రబద్ధం చేసి యోగసాధన మార్గాన్ని సుగమం చేశాడన్నారు. యోగసాధనకు పతంజలి మహర్షి ఎనిమిది అంచలు ఏర్పరచాడని, దానిని అష్టాంగయోగాగా పేర్కొంటున్నామన్నారు. యోగా అంటే కలయిక, కూర్పు, కూడిక, విధానం అనే అర్థాలు ఉన్నాయని చెబుతూ యోగసాధన అనేది ఆత్మ పరమాత్మల అనుసంధానానికి దోహదం చేస్తుందన్నారు. ఇంకా వారు ప్రసంగిస్తూ పతంజలి మహర్షి "యోగ: చిత్తవృత్తి నిరోధ:" అని యోగాను నిర్వచించాడని, ఇక్కడ "చిత్తము" అనేదానికి "మనస్సు" అనే అర్థాన్ని స్వీకరించాలన్నారు. కాబట్టి మనస్సు వలన జరిగే వృత్తులను అంటే మనసు యొక్క విధులను నిగ్రహించగలగడమే యోగా అని పేర్కొన్నారు. యోగా అనేది అటు మనసుతో పాటు ఇటు శరీరానికి కూడా సంబంధించిందన్నారు. కాబట్టి మనిషి తన శరీరాన్ని సాధనంగా చేసుకుని మనస్సును మార్గంగా చేసుకుని చేసే అద్భుతమైన ఆధ్యాత్మికయాత్రగా ఈ యోగాను పేర్కొనవచ్చున్నారు. ఈ ఆధ్యాత్మికగమనములో ఆరోగ్యం, ఆనందం, ఆయువు, ఉపవుత్పత్తులుగా లభిస్తాయన్నారు. అదేవిధంగా చురుకైన జీవనశైలి అలవడుతుందన్నారు. యోగ మనసును కట్టడి చేస్తుందని, మనసుకు శాంతిని, విశ్రాంతిని యోగా ఇవ్వగలుగుతుందన్నారు. అందుకే యోగసాధన వలన బుద్ధి వికసిస్తుందన్నారు.

### యోగాసనాలు

కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యోగా శిక్షకులు, యోగాచార్య, గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలు వారు ఆయా అంశాలను వివరిస్తూ అందరిచేత యోగాసనాలు చేయించారు. ప్రతి ఆసనానికి కూడా వీరు వివరణ ఇస్తూ, యోగాపరమైన అంశాలను అధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం, ముద్రలు మొదలైనవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, బాధల నుండి విముక్తి, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ కూడా యోగసాధన ద్వారా పొందవచ్చునని అన్నారు. యోగావలన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎన్నో మంచిఫలితాలు లభిస్తాయన్నారు. కార్యక్రమములో వీరు తాడాసనము, వృక్షాసనము, వక్రాసనము, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధహలాసనము, శలభాసనము, పాదహస్తాసనము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. ఆసనాల తరువాత సూక్ష్మవ్యాయమం చేయించబడింది. సూక్ష్మవ్యాయమం తరువాత ప్రాణాయామం చేయించబడింది. కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం కొనసాగింది. ప్రాణాయామం తరువాత ధ్యానం చేయించబడింది. చివరగా శాంతిమంత్రాలతో ఈ యోగా కార్యక్రమం ముగించబడింది. అదేవిధంగా యోగా శిక్షకులందరికీ దేవస్థానం తరుపున శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి, వారిని సత్కరించడం జరిగింది. ఈ యోగా కార్యక్రమములో యోగాచార్య బాలసుబ్రహ్మణ్యంతో పాటు కె.వి. శేషరావు, ఎస్.సుబ్బారావు, డి.వెంకయ్య, ఎం. స్వర్ణలత, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉప కార్యనిర్వహణాధికారి రవణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, శ్రీశైలప్రభ సంపాదకులు డా. సి. అనిల్కుమార్, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ కు చెందిన రమేష్ బాబు కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 12,000/- వెయిల ఆర్థిక సాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారునికి చెక్కురుపైన నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోగిపేట భాస్కర్, బసవయ్య ,వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ ఏ నగర్ వాసులు ఇళ్ల స్థలాల కోసం ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

**- దీప్తి శ్రీనగర్ నుండి శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కనీసం గూడు లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వందలాది మహిళలు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. తమకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మియాపూర్ సర్వే నెంబర్ 100,10,లలో ఉన్న హెచ్ ఎం డీఏ పరిధిలోని భూముల్లో గుడిసెలు వేసుకునేందుకు గత కొద్దిరోజులుగా ప్రయత్నిస్తున్న మహిళలను హెచ్ ఎం డీఏ అధికారులు అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి ఒకేసారి వందలాది మంది అక్కడ గుడిసెలు వేసుకున్నారు. శుక్రవారం ఉదయం అక్కడికి చేరుకున్న పోలీసులు వాటిని తొలగించడంతో మహిళలు దీప్తి శ్రీనగర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సంగీత మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న పెద్ద గద్దలను వదిలేసి, కనీస గూడు లేక ఇబ్బందులు పడుతున్న పేదలను అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిందని చెబుతున్నా ఈ సర్కార్ లో కూడా పేదలకు అన్యాయమే జరుగుతుందని ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మియాపూర్ సర్వే నెంబర్ 100,101లలో ఇప్పటికే పెద్ద ఎత్తున కబ్జాలు జరిగాయని, అయినా ఇన్నాళ్లు కళ్లు మూసుకున్న అధికారులు పేదలు గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తమకు న్యాయం చేయాలని, లేదంటే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు హెచ్చరించారు.

## యోగ గురు ఆలే సత్తయ్య ఆధ్వర్యంలో యోగా శిక్షణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** యోగ మన శరీరానికి జీవనాడి పతాంజలి యోగ గురువు మహా తపస్వీ, వీరి కాలం నాటి నుండి ఈ "యోగ"వ్యాయం ఉన్నది. కాని ప్రజలలో ప్రాచుర్యం లేదు. ఈ మధ్య కాలంలో రాం దేవ్ బాబా యోగ ప్రదర్శన వల్ల జనాధారణ పొందుతూ "విశ్వవ్యాప్తం"ప్రాచుర్యం పొందింది. ఈనాడు ఈ విశ్వానికే విశ్వగురువుగా భారత దేశం అయింది. ప్రపంచ మానవాళి ఆరోగ్యం పై దశ దిశా నిర్దేశం చేసే స్థాయిలో జూన్ 21 రోజున ప్రపంచ యోగ దినోత్సవం నిర్వహించడానికి నిర్దేశించారు. అల్లె సత్తయ్య "యోగ"గురువు తన మస్తీష్కంలో నవనాడులు వీణతంత్రం మ్రోగింది, స్మృతి పథంలో మెరుపు తీగలా ఆలోచన రేగింది. ఈ మానవ జన్మకు సార్థకం ఉండాలంటే నా వల్ల నలుగురికి మేలు జరగాలి అంటే ఏం చేయాలి.? తీవ్రంగా మదనపడుతున్న సమయంలో ఉవ్వెత్తున ఎగిసిపడింది ఒక కణిక సర్వ సంఘ పరిత్యాగివోలె దృఢ సంకల్పంతో, అకుంఠిత దీక్షతో యోగ అనే యజ్ఞంలో ఒక సమీదవోలె ఒదుగాలి నిష్ణాతులైన శిక్షకుల చేత శిక్షణ పొందాలి. ఎంత కఠినమైన, జటిలమైన సరే శిక్షణ పొందాలనే సంకల్ప బలంతో ముందుకు సాగినారు. యోగ రాందేవ్ బాబా శిక్షణ క్షేత్రంలో నియమ నిష్టలతో కఠోరమైన యోగ శిక్షణ సుశిక్షితులతో పొంది రాందేవ్ బాబా వద్ద శిక్షణ పూర్ణమైనట్లు సర్టిఫికెట్ పొంది మన నగరానికి విచ్చేసి వివిధ ప్రాంతాల్లో యోగ శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహిస్తున్నాడు. నిష్టా గరిష్టుడిగా నిలిచి మానవాళి మనుగడకు ఆరోగ్య పరంగా ఎలాంటి ముప్పు వాటిల్ల కుండా కవచకుండలంవోలె రక్షించాలనే సదాశయ తపనతో తెల్లవారు ప్రభాత వేళ ఉ"5:00గం"ల నుండి శిక్షణ ఇస్తున్నారు. అక్కడ కూడా తన విద్యు ధర్మంలో కూడా ఆర్టీసీ కార్మిక లోకానికి యోగ శిక్షణ ఇస్తున్నారు. ఇంత సుశిక్షుడైనా యోగ శిక్షకుడు మనందరిలో ఒక్కడై నిత్యం నడయాడుతున్న వ్యక్తి చేత మనమెందులకు యోగ శిక్షణ పొందకూడదు ప్రతి యొక్కరు ఆలోచించి యోగా శిక్షణ పొంది ప్రతిరోజు యోగా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం ని పొందాలని ఆశించారు.

## అమరవీరుల స్థూప నిర్మాణముకై గంగాపురి చౌరస్తాలో స్థలం కెటాయించండి



**మంథని ( ప్రశ్న న్యూస్)** ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ వర్ధంతి సభ లో ఆయనకు ఘన నివాళు లు అర్పించిన వక్తలు ఆయన సేవలను సుస్మరించారు. మంథని విద్యార్థి యువత కార్యాలయంలో శుక్రవారం నాడిక్కడ జయ శంకర్ వర్ధంతి జరిగింది. కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన కొండేల మారుతి మాట్లాడుతూ ఉద్యమ సంస్థ వర్దిల్లు తెలంగాణ సమాధ్వర్యం లో తెలంగాణ ఉద్యమ వీరుల స్మృతి చిహ్నంగా అమరవీరుల స్థూప నిర్మాణం కోసమై గంగాపురి చౌరస్తాలో స్థలం కేటాయించాలని కోరారు. ఈమేరకు ప్రతినిధి బృందం మున్సిపల్ ఛైర్ పర్సన్ రమాదేవి తో పాటు కౌన్సిలర్ల ను కలువ నున్నట్లు తెలిపారు.. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో సిద్ధాంత కర్త గా విఖ్యాత మైన జయ శంకర్ గారు సబండ వర్గాలలో చిరంజీవి గా నిలచరాని పలువురు ఆయన సేవలను స్థుతించారు... 2007 లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో ఆవిర్భావించిన వర్దిల్లు తెలంగాణ తన 18 వ సంస్థాగత వార్షికోత్సవం జూలై 5 వ తేదీ న ని?ర్వహించ నుంది. మంథని అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఉద్యమకారుల తో తమ ఆనాటి ఆందోళనల ప?ర్వల తో ప్రసంగాలు సంభదిత ఫోటోలను ప్రద?ర్శిస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో ఆనాటి ధిగ్గజాలైన అందెశ్రీ ,కొందండ రామ్ మంత్రులు శ్రీ ధర్ బాబు, సీతక్క లను ఆహ్వానిస్తామన్నారు..జయశంకర్ త్యాగ శీలలను అభినందిస్తు కొండపాక సత్య ప్రకాశ్, పొతు జ్యోతిరడ్డి, రామడుగు మారుతి, భోగోజు శ్రీనివాస్ ,పోరెడ్డి వెంకట రెడ్డి ,కె వనజారాణి ,లలిత ఠాగూర్ ,అక్కపాక లక్ష్మీ, ఈశ్వరమ్మ, బూడిద తిరుపతి, బెజ్జంకి దిగంబర్, ఇరుగురాల ప్రసాద్, గోగు రాజిరెడ్డి ,మంథని విజయ్ కుమార్, లత , జయ జయహెూ గాత్రధారీ సర్వ చిన్నబాపు తదితరులు పాల్గొన్నారు .

## ప్రొఫెసర్ జయశంకర్ సారు 14వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య



**మంథని ( ప్రశ్న న్యూస్)** ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మంథని విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య. మంతిని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం. మంథని డివిజన్ అధ్యక్షుడు గోగులర్ రాజిరెడ్డి. ముస్కే ఈశ్వరమ్మ. అక్కపాక లక్ష్మి. కందుల సదాశివ్. మిరియాల రాజిరెడ్డి . మంథని సంపత్. కాసిపేట సాంబన్న. పొడుపుల బక్కయ్య. దూడపాక సంపత్. రోడ్డ లింగయ్య లో పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులకు అస్వస్థత

**- ఫుడ్ పాయిజన్ 40 మంది విద్యార్థులకు వాంతులు విరోచనాలు**
**- పట్టించుకోని శ్రీ చైతన్య యాజమాన్యం**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్తతకు గురైన ఘటన కొండాపూర్లోని శ్రీ చైతన్య కాలేజ్ వాల్మీకి బ్రాంచ్ లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితం హాస్టల్లో ఆహారం తిన్న విద్యార్థుల్లో 40 మందికి పైగా ఒక్కసారిగా వాంతులు, విరోచనాలు అయ్యాయి. అయితే, విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్ )నాయకులు హాస్టల్ వద్దకు వెళ్లి ఆందోళణకు దిగారు. ఇంత జరిగినా శ్రీ చైతన్య యజమాన్యం వి ద్యా ర్థు ల న ు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని( ఏఐవైఎఫ్) నాయకులు ఆరోపించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. కానీ, యాజమాన్యం మాత్రం రెండు రోజులుగా విద్యార్థులను బయట ఆసుపత్రికి తీసుకువెళ్లకుండా ఆర్ఎంపీ వైద్యులను తీసుకువచ్చి చికిత్స చేయిస్తుందని ఆరోపిస్తున్నారు. సుమారు 40 మంది విద్యార్థుల్లో 27 మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. మీడియాను లోపలికి అనుమతించకుండా యాజమాన్యం అడ్డుకుని విషయం బయటకు పొక్కకుండా చూస్తోందని (ఏఐవైఎఫ్) నాయకులు ఆరోపించారు.

## తెలంగాణ ఉద్యమపితామహుడు జయశంకర్ సార్.

**- పోరాడి సాధించుకున్నతెలంగాణను అభివృద్ధి చేసుకున్నం**
**- జయశంకర్ సార్ ఆశయాలతో ముందుకు వెళ్తాం**
**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కొనియాడారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ సారధ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. పోరాటయోధుడే నాయకుడైతే పరిపాలన ఎలా ఉంటదో పదేళ్లు చూపించారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు ఫ్లోరైడ్ వాటర్తో బొక్కలువంగిపోయినోళ్లు, బోర్లు వేసి బొర్లపడ్డ రైతులను చూసి ఛలించిన మాజీ సీఎం కేసీఆర్ పదేళ్లలో ఆ బాధలు లేకుండా చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోకీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు, లక్ష్యాలతో పరిపాలన అందించారని అన్నారు. కానీ ఈనాడు అబద్దాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్నెళ్లలో ప్రజలను అరిగోస పెడుతోందన్నారు. రోజు ఎదో ఒక దుష్ప్రచారం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారే కానీ ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదన్నారు. జయశంకర్ సార్ ఉద్యమాలు, ఆశయాలను చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లు తెరువాలన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు మహనీయుల గురించి చెప్పే వాళ్లు కరువయ్యారని, మంథని నియోజకవర్గంలో మహనీయులను కనబడకుండా చేశారన్నారు. మహనీయులను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్పూర్తితో ముందుకెళ్తామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏగోలపు శంకర్ గౌడ్, వేల్పుల గట్టయ్య, బత్తుల సత్యనారాయణ, ఆరెపల్లి కుమార్ ,గర్రెపల్లి సత్యనారాయణ మంథని లక్ష్మణ్, ఇర్ఫాన్, ఆసిఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు

# భరోసా ఇచ్చేందుకు యాత్ర

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ ఓదార్పు యాత్ర చేపట్టడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమిని తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను, రాజకీయ దాడుల్లో గాయపడిన వారిని పరామర్శించాలని జగన్ నిర్ణయించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గురువారం జగన్ అధ్యక్షతన వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగన్ ప్రధానంగా పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులపై జరుగుతున్న దాడులపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో మాట్లాడిన జగన్ ఓటమి భావనను మరిచిపోవాలని నేతలకు సూచించారు. అంతే కాకుండా ప్రతీ ఇంటికీ తలెత్తుకుని పోవాలని తెలిపారు. కాలం గడిచే కొద్దీ మళ్లీ ప్రజల అభిమానం వ్యక్తం అవుతుందని, భవిష్యత్తులో రికార్డు స్థాయిలో గెలుస్తామని చెప్పుకొచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ సానుభూతి పరుల మీద, కార్యకర్తల మీద దాడులు చేస్తున్నారని ఆరోపించారు. వారందరికీ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపై ఉందని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాజకీయ దాడుల్లో గాయపడిన వారితో పాటు వైసీపీ ఓటమి బాధతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించాలని జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఓదార్పు యాత్ర కారణంగా క్రింది స్థాయిలో ఉండే నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వడంతో పాటు రాజకీయ పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొందింది. జగన్‌కు వయసుతోపాటు సత్తువ కూడా ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలతో కలిసి చేసే పోరాటాల్లో వైఎస్సార్‌సీపీకి, జగన్‌కు ఎవ్వరూ సాటిరారని అన్నారు. ప్రజలకు మరింత దగ్గరయ్యే కార్యక్రమాలు చేస్తామని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవారి పాపాలు పండే కొద్దీ ప్రజలతో కలిసి? నిలబడి చేసే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఊపందుకుంటాయన్నారు. శిశుపాలుడి పాపాలు పండినట్టుగా ఇప్పటికే చంద్రబాబు పాపాలు పండుతూనే ఉన్నాయని కామెంట్స్ చేశారు. ఓటమి భావనను మరిచిపోవాలని నేతలకు జగన్ సూచించారు. మంచి చేశామని? ప్రతీ ఇంటికీ కూడా మనం తలెత్తుకుని పోగలమన్నారు. కాలం గడిచే కొద్దీ మన పట్ల మళ్లీ అభిమానం వ్యక్తమవుతుందని? మళ్లీ మనం రికార్డు మెజార్టీతో గెలుస్తామని చెప్పుకొచ్చారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా మన కార్యకర్తలమీద, సానుభూతి పరులమీద దాడులు చేస్తున్నారని, ఆస్తులను కూడా ధ్వంసం చేస్తున్నారని అన్నారు. వారందరికీ నేతలు భరోసా ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. ప్రతీ అభిమానికీ, కార్యకర్తకూ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంటుందని గుర్తు చేశారు. ఈ భేటీకి పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులతో పాటు గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు నేతలు తోడుగా ఉండాలని జగన్ దిశానిర్దేశం చేశారు. రాజకీయదాడుల్లో గాయపడిన వారిని పరామర్శించాలని? వారిలో ఆత్మస్థైర్యం నింపాలని సూచించారు. రాబోయే రోజుల్లో తాను కూడా నేరుగా వచ్చి కార్యకర్తలను కలుస్తానని చెప్పారు. ప్రతీ కార్యకర్తనూ కలిసి వారికి భరోసానిచ్చే కార్యక్రమం చేస్తానని చెప్పుకొచ్చారు. మన పార్టీ కోసం కష్టపడుతూ?. జెండాలు మోసిన కార్యకర్తలకు అండగా ఉండాలని జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఉన్నవారి నుంచి ప్రలోభాలు ఉంటాయని?. వాటి ఎదుర్కొనే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులకు తోడుగా ఉండాలని చెప్పారు. కార్యకర్తలను, నేతలను పిలిచి మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని?. ఓటమిని మరిచిపోయి పని చేసుకోవాలన్నారు. 175 సీట్లు సాధిస్తామని ధీమాగా చెప్పిన వైసీపీ నేతలు 11 సీట్లలో మాత్రమే గెలిచి.. ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేదు. భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెట్టిన జగన్ వైసీపీ నేతలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరినీ ఈ సమావేశానికి ఆహ్వానించి వారికి దిశానిర్దేశం చేశారు

# ఆ రెండు టీడీపీ కోటాలోకే

## - 45 నుంచి 40కి తగ్గిన బలం

**విజయవాడ :** ఎన్నికల ముందు నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేసిన వైసీపీ తన గొయ్యి తానే తవ్వుకున్నట్లైంది. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు, స్థానిక సంస్థల కోటాలో గెలుపొందని మరో ఇద్దరిని అనర్హులుగా ప్రకటించడంతో మండలిలో వైసీపీ బలం తగ్గింది. వేటు వేయకుండా ఉంటే కనీసం ఆ నలుగురు టెక్నికల్‌గా అయినా వైసీపీ సభ్యులుగా సభలో ఉండేవారు. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఆ రెండు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. వైసీపీకి సభలో కనీసం పోటీ చేసే బలం కూడా లేకపోవడంతో ఆ రెండు స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి.

టీడీపీ నుంచి మండలిలో అడుగుపెట్టే ఆ ఇద్దరు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నికలకు ముందు టీడీపీకి మద్దతు పలికారని ఎమ్మెల్సీలపై అర్థరాత్రి పూట అనర్హతా వేటు వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది వైసీపీ ప్రభుత్వం.. అయితే అది ఆ పార్టీకే రివర్స్ అవుతోంది. ఎందుకంటే ఆ ఖాళీలన్నీ టీడీపీ ఖాతాలో చేరిపోతున్నాయి. మొత్తం నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హతా వేటు వేశారు. అందులో ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఉన్నారు. మరో ఇద్దరు స్థానిక సంస్థల కోటాలో గెలిచారు. కడప జిల్లాకు చెందిన సి.రామచంద్రయ్య, అనంతపురం జిల్లాకు చెందిన ఇక్బాల్ ఎమ్మెల్యే కోటాలో వైసీపీ ఎమ్మెల్సీలుగా గెలిచారు. వారిద్దరు టీడీపీలో చేరడంతో అనర్హత వేటు వేయించారు జగన్. ఆ ఇద్దరు రాజీనామాలు ఇచ్చినా అనర్హతా వేటు వేయించారు. ఇప్పుడు ఉపఎన్నికల షెడ్యూల్ వచ్చింది. ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు జులై 2 తుది గడువిచ్చింది. ఉపసంహరణకు ఆ నెల 5 వరకు గడువు ఉంది. జులై 12న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇప్పుడు ఉన్న బలాబలాలను చూస్తే 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్న వైసీపీకి అసలు పోటీ చేసే చాన్స్ కూడా లేదు. అంటే రెండు స్థానాలు ఏకగ్రీవం అవుతాయి. అనర్హతా వేటు వేయకపోతే.. కనీసం సాంకేతికంగా అయినా వారు వైసీపీ సభ్యులుగా ఉండేవారు.

వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తామన్న ధీమాకు పోయి.. ఆ అవకాశాన్ని కూడా కోల్పోయింది. 2018లో వైసీపీలో చేరిన సి.రామచంద్రయ్యను. 2021లో ఎమ్మెల్సీ పదవి వరించింది. ప్రస్తుతం ఆయనకు మరో మూడేళ్లకుపైగా పదవీకాలం ఉంది. టీడీపీలో రాజకీయం జీవితం ప్రారంభించి మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన రామచంద్రయ్య తర్వాత పీఆర్పీ బాట పట్టి.. దాని విలీనం తర్వాత కాంగ్రెస్ చలవతో ఎమ్మెల్సీ అయ్యి, మరో సారి మంత్రిగా కూడా పనిచేశారు .. తర్వాత వైసీపీలో చేరి పదవి దక్కించుకున్నారు. కాంగ్రెస్, వైసీపీల్లో ఉన్నప్పుడు ఆయన చంద్రబాబును ఒక రేంజ్లో టార్గెట్ చేసిన చరిత్ర ఉంది. ఆ క్రమంలో ఈ సారి టీడీపీ ఆయనకు మరో అవకాశం ఇవ్వడం డౌటే అంటున్నారు. మరో మాజీ ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్ అనంతపురం జిల్లాలోని హిందూపురం నేత .. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి హిందూపురంలో నందమూరి బాలకృష్ణపై పోటీ చేసి 18 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఆయన్ని 2019లో ఎమ్మెల్సీని చేసింది. 2021లో రెండో సారి ఎమ్మెల్యే కోటాలో మరోసారి ఎమ్మెల్సీ అవకాశమిచ్చింది. ఆయన పదవీ కాల 2027 మార్చి వరకు ఉంది. హిందూపురం నుంచి మరోసారి పోటీ చేయాలని భావించిన ఇక్బాల్‌కు జగన్ టికెట్ నిరాకరించడంతో.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రికమండేషన్‌తో బెంగళూరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని దీపికను తీసుకొచ్చి హిందూపురంలో బాలయ్యపై నిలబెట్టిన వైసీపీ బొక్కబోర్లా పడింది.

ఇక్బాల్ చేరిక టీడీపీకి ప్లస్ అయి.. 32,597 ఓట్ల మెజార్టీతో బాలయ్య హ్యాట్రిక్ విజయం నమోదు చేశారు. ఆ క్రమంలో ఈ సారి మాజీ ఐపీఎస్ అయిన ఇక్బాల్‌కు మైనార్టీ కోటాలో చంద్రబాబు ఛాన్స్ ఇస్తారంటున్నారు. ఇక రెండో స్థానానికి టీడీపీ ఎవరికి అవకాశం ఇస్తుందనేది ఆసక్తి రేపుతోంది. రేసులో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ముందు కనిపిస్తున్నారు. జనసేనాని పవన్‌కళ్యాణ్ కోసం తన సీటు త్యాగం చేసిన ఆయన పవన్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

పవన్ 70,279 మెజార్టీతో తొలిసారి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడం వెనుక వర్మ పోషించిన రోల్‌ని ఎవరూ కాదనలేదు. అసలు వర్మ సీటు త్యాగం చేసినప్పుడే మొట్టమొదటి ఎమ్మెల్సీ పదవి ఆయనకు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి ఉన్నారు. ఆయన్ని ఎమ్మెల్సీ చేయాలని పవన్ కూడా పట్టబట్టే అవకాశం కనిపిస్తుంది. ఇక విశాఖపట్నంకు చెందిన వంశీకృష్ణయాదవ్ స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన దానికి రాజీనామా చేసి విశాఖ సౌత్ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన రాజీనామాను ఆమోదించకుండా వైసీపీ అనర్హత వేటు వేసి విమర్శలు మూటగట్టుకుంది. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా 2021లో ఎన్నికైన ఇందుకూరి రఘురాజుపై కూడా వేటు పడటంతో ఆ స్థానం కూడా ఖాళీ అయింది. 58 మంది సభ్యులున్న శాసనమండలిలో వైసీపీకి 45 మంది సభ్యులుండే వారు. ఇప్పుడీ నలుగురూ దూరమయ్యారు. మరోవైపు గుంటూరు జిల్లా నుంచి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఉన్న గురజాల మాజీ ఎమ్మెల్చే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికల ముందు వైసీపీకి రాజీనామా చేశారు. వైసీపీ ఘోర పరాజయంతో మరింత మంది ఎమ్మెల్సీలు కూటమికి జైకొట్టే పరిస్థితి కనిపిస్తుంది. మొత్తానికి ఇప్పటికైతే కొత్త ప్రభుత్వంలో శాసనమండలి సమావేశాలు మొదలుకు కాకుండానే ఆ పెద్దల సభలో వైసీపీ బలం 45 నుంచి 40కి పడిపోవడం విశేషం.

# చంద్రబాబుకు ఆర్థిక సవాళ్లు

**విజయవాడ :** ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక సవాళ్లను ఎదుర్కొనున్నారు. టీడీపీ కూటమిలో జనసేన, బీజేపీ ఉన్నాయి. వాటితో సంప్రదించే ఏ నిర్ణయమైనా తీసుకోవాలి. ఆ పార్టీలు అడ్డు చెబితే, ఆ నిర్ణయం అమలుకు నోచుకోదనేది స్పష్టం. చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పేరుతో భారీగా సంక్షేమ పథకాలను ప్రకటించారు. వాటి అమలుకు ఏడాదికి దాదాపుగా రూ. 80 వేల కోట్లు నుంచి రూ. లక్ష కోట్లు వరకు అవుతాయని అంచనా. గత ప్రభుత్వం ఇచ్చిన కొన్ని సంక్షేమ పథకాలకే ఐదేళ్లలో రూ. 2.70 లక్షల కోట్లు ఖర్చు చేశారు. అయితే టీడీపీ కూటమి ఇచ్చిన హామీలతో ఏడాదికి దాదాపుగా రూ. 80 వేల కోట్లు నుంచి రూ. లక్ష కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. గతం కంటే ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరోవైపు ఏపీలో ఆర్థిక పురోగతి ఆశించినంతగా పెరగటం లేదు. పథకాలను అమలు చేస్తే అప్పులు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పటికీ లోటు బడ్జెట్ కనబడుతుంది. సంక్షేమ పథకాల్లో ప్రధానంగా 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు మహిళలకు నెలకు రూ. 1,500 చొప్పున ఏడాదికి రూ. 18,000 ఇవ్వాలి. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు మహిళలకు ఏడాదికి రూ. 18,000 ఇచ్చారు. కానీ చంద్రబాబు ఏకంగా 19 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు వరకు గల మహిళలకు ఇస్తానన్నారు. దీనివల్ల ఇప్పుడున్న లబ్ధిదారుల సంఖ్య మూడింతలు, నాలుగింతలు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం పడుతుంది. అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పటికే ఆర్టీసీ నష్టాల్లో ఉంది. ఇప్పుడు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే, ఆర్టీసీ మరింత నష్టాల్లోకి వెళ్తుంది. ఉచిత బస్ ప్రయాణానికి అయిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. దీనివల్ల ఆర్థికంగా భారం పడనుంది. అమ్మఒడి పథకంతో ప్రస్తుతం స్కూల్‌కి వెళ్లిన విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 ఇస్తున్నారు. ఇది కుటుంబంలో ఒక విద్యార్థికే ఇస్తున్నారు. అయితే ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే, అంతమందికీ 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ. 15,000 ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనివల్ల లబ్ధిదారులు సంఖ్య భారీగా పెరుగుతుంది. ఫలితంగా ఆర్థిక భారం పెరుగుతుంది. అలాగే సామాజిక పెన్షన్ రూ. 3,000 నుంచి రూ. 4,000లకు పెంపు, అలాగే వికలాంగుల పెన్షన్ రూ. 6,000 పెంపు, బీసీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తానని ప్రకటించారు. దీనివల్ల పెన్షన్ లబ్ధిదారులు నాలుగు రెట్లు పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు పెన్షన్ 60 ఏళ్లు నిండిన వారికి ఇస్తున్నారు. అంటే పదేళ్ల వ్యవధిలో నాలుగు రెట్లు లబ్ధిదారులు పెరుగుతారు. దీనివల్ల ఆర్థిక భారం భారీగా పెరుగుతుంది. నిరుద్యోగ భృతి నెలకు మూడు వేలు ఇస్తామని ప్రకటించారు. దీనివల్ల కూడా ఆర్థిక భారం పడనుంది. కోట్ల రూపాయాలు ఖర్చు కానుంది. అలాగే రైతులకు ఏడాదికి రూ. 20 వేలు హామీ అమలు చేయాలంటే, చాలా వరకు నిధులు అవసరం అవుతాయి. అయితే ఇందులో రూ. 6,000 కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద ఇస్తుంది. మిగిలిన రూ. 14,000 రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. ఇందుకోసం కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అన్నా క్యాంటీన్లు వంటి వాటికి కూడా కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. నిరుద్యోగం భృతి పేరుతో ప్రతి నెల నిరుద్యోగ యువతకు రూ. 3,000 ఇస్తామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు లక్షల్లో ఉన్నారు. దీనివల్ల కూడా కోట్లాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉందిసంక్షేమ పథకాలతో ఆర్థిక భారం పెరగడంతో పాటు అప్పులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. రాష్ట్ర విభజన జరిగిన తరువాత వచ్చిన అప్పులతో పాటు చంద్రబాబు హయంలో కూడా భారీగా అప్పులు పెంచేశారు. చంద్రబాబు తరువాత జగన్మోహన్ రెడ్డి కూడా అప్పులు చేశారు.

ఇప్పుడు మళ్లీ చంద్రబాబే పీఠం ఎక్కారు. సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడానికి అప్పులు భారీగా పెరుగుతాయి. రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం వంటివి కూడా చేయాల్సి ఉంది.

# తెరపైకి జగన్ విలాస జీవితం

**విశాఖపట్టణం :** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో సరిగ్గా రోడ్లను వేయలేకపోయారు. వాటికి కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేకపోయారు. నిధుల లేమి కారణంగా ఎన్నో ప్రాజెక్టులు ఆగిపోయాయి. గ్రామాల్లో వాటర్ ట్యాంకర్లు సరఫరా చేసినందుకు కోవిడ్ సమయంలో పేషంట్లకు భోజనాలు సరఫరా చేసినందుకు బిల్లులు చెల్లించాలని కానీ ప్రభుత్వం ఇవ్వడం లేదని చిన్న చిన్న కాంట్రాక్టర్లు లక్షల సంఖ్యలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసుకున్నారు. ప్రతీ వారం అప్పులు తీసుకు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ వివరాలు బయటకు రావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఏపీలో సీఎంగా జగన్ ఉన్నప్పుడు ఇష్టపడి కట్టుకున్న రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు దేశంలో వైరల్ టాపిక్ గా మారింది. 61ఎకరాల్లో మొత్తం ఏడు బ్లాకులు నిర్మించారు. లోటులో ఉన్న రాష్ట్రం... వారానికి మూడు, నాలుగు వేల కోట్లు ఆర్బీఐ దగ్గర అప్పు తీసుకు రానిదే రోజు గడవని రాష్ట్రంలో జగన్ తాను విశాఖ నుంచి పరిపాలన చేయాలన్న కోరికతో ఈ క్యాంప్ ఆఫీస్‌ను నిర్మంచుకున్నారు. జాతీయ మీడియా చానల్లన్నీ జగన్ ప్యాలెస్ పై ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్నాయి. ఈ భవనంపై జరుగుతున్న ప్రచారం అబద్ధమని చెప్పేందుకు కొంత మంది వైసీపీ నేతలు ఇంగ్లిష్ చానల్లతో మాట్లాడుతూ ఇది జగన్ సొంత భవనం కాదని ప్రభుత్వ భవనం అంటున్నారు. ల అది రాష్ట్రపతి, ప్రధానుల విడిది కోసమంటూ చెబుతున్నారు. అయితే రాష్ట్రపతి , ప్రధానులు వస్తే ఎక్కడుండాలో వారికి ప్రత్యేకమైన విడిది నేవల్ బేస్‌లో ఉంటుందని గుర్తు చేస్తున్నారు. చేసిన తప్పును సమర్థించుకోవడానికి వారిపైకి నిందలేయడంపైనా విమర్శలు వస్తున్నాయి. ఒక్క విశాఖ రుషికొండ ప్యాలెస్ మాత్రమే కాదు.. తాడేపల్లి ప్రస్తుతం జగన్ ఉంటున్న నివాసంలోనూ పదుల కోట్లలో ఖర్చు పెట్టి సౌకర్యాలు కల్పించుకున్నారు. క్యాంపు కార్యాలయంలో ప్రస్తుతం వినియోగిస్తున్న ఫర్నిచర్, ఇతర సామగ్రి కూడా ప్రజాధనంతో కొనుగోలు చేసినవే.. దాన్ని సీఎం క్యాంపు కార్యాలయంగా ప్రకటించిన తర్వాత హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ నుంచి హెచ్ బ్లాక్ నుంచి యూపీఎస్, కంప్యూటర్లను అక్కడికి తరలించారు. ఆయన మాజీ ముఖ్యమంత్రిగా మారిన తర్వాత క్యాంపు కార్యాలయంలో రాజకీయ భేటీలు మాత్రమే నిర్వహిస్తున్నారు. దాన్ని ప్రస్తుతం వైసీపీ కేంద్ర కార్యాలయంగా మార్చుకున్నారు. ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఫర్నిచర్, ఇతర సామగ్రినే అక్కడ వాడుతున్నారు. ఇక కిటికీలు, వ్యాకట్టర్లు, ఏసీలు సహా మొత్తం ప్రజాధనంతోనే కొనుగోలు చేశారు. జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాధనం వినియోగించి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. ఆ భవనం ప్రైవేటు కట్టడం అయినప్పటికీ భద్రత పేరుతో ఇంటి చుట్టూ ప్రహరీపై 20 అడుగుల ఎత్తులో ఐరన్ ఫెన్సింగ్ ప్రజాధనతోనే చేయించుకున్నారు. అమరావతిలో 8 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రజావేదికకు అనుమతులు లేవని కూల్చివేయించి.. తన విధ్వంస పాలన మొదలుపెట్టారు జగన్ అయితే మరోసారి సీఎం అవుతానన్న ఓవర్ కాన్ఫిడెన్స్‌తో విశాఖకు రాజధాని మార్చాలని రుషికొండలో ఎలాంటి అనుమతులు లేకుండానే రాజప్రసాదం కట్టించారు .. దానిపై కేసులు పెడితే కోర్టుకు కూడా తప్పుడు సమాచారం అందించారు. పర్యావరణ ఉల్లంఘనలు జరిగాయని ఇప్పటికే హైకోర్టు నియమించిన కమిటీ తేల్చింది. హైకోర్టు నిర్ణయం రావాల్సి ఉంది. ఇవి మాత్రమే కాదు.. జగన్ కుటుంబానికి చెందిన సాక్షి దినపత్రిక, భారతి సిమెంట్స్ కూడా అత్యధిక కొనుగోలు దారు ఏపీ ప్రభుత్వమే. సాక్షి పత్రిక సర్క్యులేషన్ లో సగానిపైగా ప్రజల డబ్బుతోనే కొనపించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, వాలంటర్లు ఇలా అందరితో కొనిపించారు. ఇక భారతి సిమెంట్స్ గురించి చెప్పాల్సిన పని లేదు. ఏపీలో జరిగిన ప్రతి నిర్మాణానికి భారతి సిమెంట్స్ వాడారు. రేటు పెంచి మరీ అందరూ కొనుగోలు చేసేలా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడికి వెళ్లాలన్నా స్పెషల్ ఫ్లైట్లే. రెండు కిలోమీటర్లకు హెలికాప్టర్ రైడ్ ఉపయోగి?సతారు. ప్రజాధనాన్ని ఇలా సొంతానికి వాడుకున్న ఒక్కరంటే ఒక్క సీఎం కూడా చరిత్రలో ఉండరన్న విమర్శలు అందుకే వస్తున్నాయి. ముఖ్యమంత్రి అయితే మాత్రం ఇంత విచ్చలవిడిగా ప్రజాధనాన్ని సొంత ఖర్చులకు ఎలా చేసుకుంటారన్న ప్రశ్నలు సామాన్యుల దగ్గర నుంచి వస్తున్నాయి. ముఖ్యమంత్రి ప్రజాసొమ్ముకు కస్టోడియన్. ప్రజలు శ్రమ చేసి రూపాయి రూపాయి పన్నులుగా కడితే వచ్చే సొమ్మును అంతే జాగ్రత్తగా ప్రజోపయోగం కూడా వాడాలి. ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారంటే.. తనకు ప్రజల సొమ్ముపై తనకు పేటెంట్ ఉన్నట్లు ఇష్టానుసారం ఖర్చుచేయడానిక అవకాశం లేదు. కానీ ఇప్పుడా ఆలోచన అధికారంలోకి వచ్చే వారికి ఉండటం లేదు. బయిటకు వస్తున్న దుబారా ఖర్చులు మిళనాడులో అధికారంలోకి వచ్చిన స్టాలిన్ దుబారా ఖర్చులు తగ్గించేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. అసెంబ్లీలో క్యాంటీన్ ను మూయించారు. మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకు ఎవరికి వారు ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రజా ప్రతినిధులకు ఇష్టం లేకున్నా.. ప్రజల మధ్య చులకన అవుతామని భావించి ఎవరూ నోరు మెదపలేదు. కానీ తాను ఒక నిరుపేద ముఖ్యమంత్రినని.. పెత్తందారులతో పెద్దయుద్ధమే చేస్తున్నానని నిన్నటి వరకు ఏపీని పాలించిన జగన్ చెప్పుకొచ్చారు. కానీ ఆయన అధికారం నుంచి దూరమైన నాటి నుంచి ఆయన పేద కాదు.. ధనిక సీఎం అని ఒక్కొక్క ఘటన వెలుగులోకి వస్తోంది. మొన్నటికి మొన్న రుషికొండలో కళ్ళు బైర్లు కమ్మే నిర్మాణాలు బయటకు వచ్చాయి. 500 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆ భవనాల్లో ప్రతి కట్టడం ఒక అద్భుతమే. ఆ విషయం అలానే ఉండగా.. జగన్ సర్కార్ కౌన్సిల్ సమావేశం నాడు టీ ఖర్చు అక్షరాలా రూ. 4,12,000 (నాలుగు లక్షల 12 వేల రూపాయలు). ఒక్కరోజులో నాలుగు లక్షల రూపాయల విలువ చేసే టి, కాఫీ తాగేసారంటే ఈ పేద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంత ఆకలితో ఉన్నారో అర్థమవుతుంది. అయితే ముందస్తుగానే అంచనా వేసి మరి టీ, కాఫీ కోసం నిధులు కేటాయించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 2021 డిసెంబర్ 10న కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆరోజు టి, కాఫీ, స్నాక్స్ ఖర్చు కోసమని రూ. 4,12,000 అవసరమని ముందుగానే ఎస్టిమేషన్ తయారు చేశారు. ప్రస్తుతం ఈ ఎస్టిమేషన్కు సంబంధించి ధ్రువీకరణ పత్రం ఒకటి సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఒక్కరోజులో అంత ఎలా తాగారు రా? నీళ్లు కూడా తాగకుండా.. కాఫీ,టీలు మాత్రమే తాగారా ఏంట్రా? అంటూ నెటిజెన్లు కామెంట్లు పెడుతున్నారు. ముఖ్యంగా టిడిపి శ్రేణులు ట్రోల్ చేస్తున్నారు. ఆంధ్ర పేద రాష్ట్రం అని చెప్పుకునే జగన్ దీనికి సమాధానం చెప్పాలన్న డిమాండ్ పెరుగుతోంది. సిబిఎన్ ఎగైన్ పేరిట పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. రుషికొండలో నిర్మాణాల విషయంలోనే వైసీపీ చుట్టూ పెద్ద ఎత్తున వివాదాలు నడుస్తున్నాయి. అక్కడ నిర్మాణాలు, కట్టడాలు.. ఇలా ఒకటేమిటి ప్రతి అంశము వైరల్ గా మారింది. వైసీపీ నుంచి దిద్దుబాటు చర్యలకు నేతలు దిగుతున్నా ప్రజల్లోకి బలంగా చర్చికెళ్ళింది. ఇప్పుడు టీ, కాఫీ, స్నాక్స్ అంటూ ప్రచారం ప్రారంభమైంది. వైసీపీ హయాంలో జరిగిన దుబారా ఖర్చు బయట పెట్టాలన్నది లక్ష్యంగా కనిపిస్తోంది. ముమ్ముందు ఇలాంటి పోస్టులు మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తానికైతే ఇప్పుడు సోషల్ మీడియాలో వైసీపీ దుబారా ఖర్చు హైలెట్ అవుతోంది.

## యువకుడి ఆత్మహత్య



**మేడ్చల్** దుండిగల్ పియస్ పరిదిలో శ్రీ కాంత్(22)అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు శ్రీకాంత్ స్థానిక గ్లాండ్ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తు అద్దెరూంలో ఉంటున్నారు. పోలీసులు మృతదేహాన్ని ధీ హస్పిటల్ కి తరలించి కేసు నమోదు చేసారు.

# చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే భార్య ఆత్మహత్య

**మేడ్చల్** చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపా దేవి ఆత్మహత్య చేసుకున్నారు. అల్వాల్ లోని పంచశీల కాలనీలోని నివాసంలో ఆమె ఉరి వేసుకున్నారు. రూపాదేవి వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు తెలియాల్సి ఉంది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రూపాదేవి దంపతులకు ఇద్దరు పిల్లలు కాగా.. ఆమె రెండు రోజుల నుంచి స్కూలుకు వెళ్లలేదని సమాచారం రమాదేవి ఆత్మహత్య అర్ధరాత్రి బయటకు వచ్చింది. ఆత్మహత్యకు ముందు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు భార్య వీడియో కాల్ చేసారు. బుధవారం అల్వాల్ నుంచి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండికి వెళ్లగా, సాయంత్రం ఆయనకు రూపాదేవి వీడియో కాల్ చేసి చనిపోతున్నానని చెప్పారు. మేడిపల్లి సత్యం ఇంటికి చేరుకునేలోపే ఆమె ఆత్మహత్య చేసుకోగా, విగతజీవిగా పడి ఉన్న భార్యను చూసి సత్యం బోరున విలపించారు.

# కలెక్టర్‌ను కలిసిన బైపాస్ బాధితులు



**నల్గోండ** నల్లగొండ జిల్లా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని నల్లగొండ బైపాస్ బాధితులు కలిసారు. -బాధితులకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, సిపిఎం నేతలు మద్దతు పలికారు. మొదటి, రెండో ఆప్షన్ లను కాదని మూడో ఆప్షన్ ఎంచుకోవడంతో.. 2వేల మంది బాధితులు ఇండ్లు, ప్లాట్లు కోల్పోతున్నారు. మంత్రి కోమటిరెడ్డి తక్షణమే స్పందించి మూడో ఆప్షన్ ను రద్దు చేయాలని కోరారు. వచ్చే 15 రోజుల సమస్యను పరిష్కరించి బాధితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి. చేసారు. న్యాయం జరగకుంటే.. బాధితుల పక్షాన ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల హెచ్చరించారు.

# గళ్ళా మాధవి అను నేను

**అమరావతి** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలిగా గళ్ళా మాధవి ప్రమాణ స్వీకారం చేసారు. గుంటూరు పశ్చిమ నుండి గెలిచిన గళ్ళా మాధవి రాష్టంలో మహిళా ఎమ్మెల్యేల్లో రెండో అత్యధిక మెజారిటీ సాధించారు. ప్రచార సమయంలోనే చంద్రబాబునాయుడు ప్రశంసలు అందుకున్నారు.

# మత్స్యకార వేషధారణలో నర్సాపురం ఎమ్మెల్యే

**అమరావతి** నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ వినూత్న రీతిలో అసెంబ్లీకి వచ్చారు. జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే, సాంప్రదాయ మత్స్యకారునిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టారు.

మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన బొమ్మిడి నాయకర్ . ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. చేప, వలతో సాంప్రదాయ మత్స్యకారునిగా వినూత్న రీతిలో అసెంబ్లీలోకి అడుగు పెట్టారు.

# రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీకి సీఎం చంద్రబాబు

**అమరావతి** ఏపీ సీఎం చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. సీఎంగానే మళ్లీ సభలో అడుగు పెడతానని 2021లో ఆయన శపథం చేశారు.

దాన్ని నిలబెట్టుకుంటూ ఆయన శుక్రవారం అసెంబ్లీలో అడుగుపెట్టారు. అసెంబ్లీకి ప్రణమిల్లి లోపలికి వెళ్లారు. మరికాసేపట్లో చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ తో పాటు ఎమ్మెల్యేలంతా ప్రొటెం స్పీకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు.

# బంగారం షాపు దొపిడీ

## - దుండగులను పట్టుకోవాడానికి ప్రత్యేక బృందాలు

**మేడ్చల్** దొంగతనానికి పాల్పడ్డ దుండగులను తొందర్లోనే పట్టుకుంటామని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. శు క్రవారం మేడ్చల్ డిసిపి గా కోటిరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు.

అనంతరం మేడ్చల్ పట్టణంలో శ్రీ జగదాంబ జువెలరీస్ లో నగల వ్యాపారిపై దుండగులు కత్తితో దాడి చేసి నగల చోరీకి ప్రయత్నించిన సంఘటన స్థలాన్ని మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి ,సిఐ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దుండగులను పట్టుకోవడానికి ప్రత్యేకమైన బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దుండగులకు సంబంధించిన పలు కీలక ఆధారాలు కూడా సేకరించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తద్వారా సీసీ కెమెరాలు నేరస్తులను పట్టుకోవడం ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రాబరీ కేసు కింద కేసు నమోదు చేసినట్లు డిసిపి చెప్పారు.

# కేజ్రీవాల్‌కు షాక్

నిర్ణయం తీసుకుంది. అంతకు ముందు బెయిల్ మంజూరు కావడంతో కేజ్రీవాల్ శుక్రవారం సాయంత్రం జైలు నుంచి విడుదలవుతారని భావించారు. కానీ, అంతలోనే హైకోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మనీల్యాండరింగ్ ఆరోపణలపై అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సాధారణ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. రూ.లక్ష వ్యక్తిగత పూచీకత్తు సమర్పించిన తర్వాత ఆయన్ని విడుదల చేయవచ్చని న్యాయమూర్తి న్యాయ్ బిందు ఆదేశించారు. తీర్పును పైకోర్టులో అప్పీలు చేయడానికి వీలుగా 48 గంటలపాటు నిలిపివేయాలన్న ఈడీ వినతిని న్యాయమూర్తి తోసిపుచ్చారు. విచారణకు సహకరించాలని, సాక్షుల్ని ప్రభావితం చేయరాదని కేజ్రీవాల్‌కు షరతులు విధించింది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. ఈడీ మాత్రం సహ నిందితుల నుంచి వచ్చిన డబ్బుతో కేజ్రీవాల్‌కు సంబంధం ఉందని వాదనలు వినిపించింది. 2021 నవంబరు 7న గోవాలోని ఓ హోటల్లో కేజ్రీవాల్ బస చేసినప్పుడు ఆయన తరపున బిల్లును చెల్లించిన చరణ్‌ప్రీత్ సింగ్ కూడా ఈ కేసులో నిందితుడేనని పేర్కొంది. వివిధ మార్గాల ద్వారా చరణ్‌ప్రీత్‌కు రూ.45 కోట్లు నగదు వచ్చిందని ఆరోపించింది. అంతేకాదు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఎన్నిసార్లు సమన్లు జారీచేసినా ఉద్దేశపూర్వకంగా విచారణకు రాలేదని పేర్కొంది. తొమ్మిదిసార్లు అలా జరిగినా తాము అరెస్టు చేయలేదని తెలిపింది. కేజ్రీవాల్ బెయిల్‌ను వ్యతిరేకిస్తూ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ అర్జెంటుగా విచారణ చేపట్టాలని కోరింది. దీంతో జస్టిస్ సుధీర్ కుమార్ జైన్, జస్టిస్ రవీందర్ దుడేజాల ధర్మాసనం విచారణకు స్వీకరించింది. మరో 10 లేదా 15 నిమిషాల్లో కేసు తమ వద్దకు వస్తుందని, విచారణ చేపడతామని పేర్కొంది. అప్పటి వరకూ ట్రయల్ కోర్టు ఆర్డర్ అమలు నిలిపివేయాలని స్పష్టం చేసింది. మరోవైపు, కేజ్రీవాల్ సతీమణి సునీతా, ఆప్ కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జైలుకు వెళ్లి ఆయనకు స్వాగతం పలకాలని ప్రణాళిక వేసుకున్నారు. కానీ, ఇంతలోనే కోర్టు తీర్పు రావడం గమనార్హం. మరోవైపు, ఢిల్లీలో నీటి సంక్షోభంపై కూడా ఆప్ నిరసనలకు పిలుపునిచ్చింది.

# ఏపీలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

చంద్రబాబు అసెంబ్లీని బహిష్కరించారు. కౌరవ సభలో తాను ఉండలేనని గౌరవ సభలో సీఎంగా తిరిగి వస్తానని ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు. సీన్ కట్ చేస్తే అన్నట్లుగానే తిరిగి ఇప్పుడు సీఎంగానే చంద్రబాబు అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. తన రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లో మట్టి కరిపించడమే కాకుండా కనీసం విపక్ష హోదా కూడా లేకుండా చేసేసిన చంద్రబాబు ఇవాళ విజయగర్వంతో అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. గతంలో తాను చేసిన ప్రతిజ్ఞకు కట్టుబడి దాదాపు రెండున్నరేళ్ల పాటు అసెంబ్లీకి రాకుండా ఉండిపోయిన చంద్రబాబు.. ఇవాళ సీఎంగా తిరిగి అడుగుపెట్టడంతో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు, శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అప్పట్లో అసెంబ్లీలో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల హేళనలను భరించి, భరించి చివరికి బహిష్కరణ చేసి వెళ్లిపోయిన చంద్రబాబు తిరిగి శాసనసభకు సీఎంగా అడుగుపెడతారా అన్న సందేహాలు కూడా వ్యక్తమయ్యాయి. ఎందుకంటే అప్పటికి పవన్ కళ్యాణ్ తో కానీ, బీజేపీతో కానీ పొత్తు లేదు. అలాగే జనసేన-బీజేపీ పొత్తు కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో చంద్రబాబు తోటి విపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే కాకుండా చాలా విషయాల్లో వెనక్కి తగ్గారు. ఈ మంత్రం ఫలించి ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. ఇప్పుడు అన్నట్లుగానే శపథం నెరవేర్చుకుంటూ అసెంబ్లీలో అడుగుపెట్టారు.

తొలి రోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి వస్తున్న క్రమంలో దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన సీఎం చంద్రబాబు వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సీఎం చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత ఏపీ అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. కౌరవ సభను గౌరవ సభగా మార్చాకే సభలో అడుగు పెడతానని 2021లో ఆయన శపథం చేశారు. తొలుత అసెంబ్లీ మెట్ల వద్ద ప్రణమిల్లారు. అనంతరం అసెంబ్లీ ద్వారం వద్ద కొబ్బరి కాయ కొట్టి లోపలికి అడుగుపెట్టారు. అసెంబ్లీలోకి అడుగుపెట్టిన సీఎం చంద్రబాబుకు వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం సభలో నవ్వుతూ అడుగుపెట్టిన సీఎం సభ్యులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గౌరవ సభకు స్వాగతం అంటూ సభ్యులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సీఎం చంద్రబాబు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఆత్మీయంగా పలకరించారు. సీఎం చంద్రబాబు సభలో అడుగుపెట్టిన సమయంలో 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గౌరవ సభకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేయించారు. అనంతరం సభ నేటికి వాయిదా పడింది.

# రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ కేబినెట్ భేటీ అనంతరం శుక్రవారం రాత్రి 7 గంటలకు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమేనని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ఇస్తామని హామీ ఇచ్చిన సోనియా గాంధీ, రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. సోనియా గాంధీ మాట చెప్పారంటే అది శిలా శాసనం అన్నారు.

### సోనియా గాంధీ మాట అంటే శిలాశాసనం..

'వరంగల్ డిక్లరేషన్ లో రూ.2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చారని కొందరు కామెంట్లు చేశారు. కానీ తమ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని భావించింది. ఈ మేరకు తెలంగాణ కేబినెట్ లో చర్చించి రైతు రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో బీఆర్ఎస్ రెండుసార్లు ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా తొలిసారి రూ.16 వేల కోట్ల రుపాయాలు ఖాతాల్లో వేశారు. రెండోసారి రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రెండు విడతల్లో చేసిన రుణమాఫీ రూ.28 వేల కోట్లు.

### బీఆర్ఎస్ 10 ఏళ్లలో రూ.28 వేల కోట్లు మాఫీ

డిసెంబర్ 11, 2018 వరకు కటాఫ్ డేట్ గా పరిగణనలోకి తీసుకుని రుణమాఫీ చేశారు. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023 వరకు గత ఐదేళ్లను కటాఫ్ డేట్ గా తీసుకుని రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రైతు రుణమాఫీ కోసం రూ.31,000 కోట్లు అవసరం. నిధులు సమీకరించి అన్నదాతల రుణాలు మాఫీ చేసి వ్యవసాయం దండగ కాదు పండుగ అని రాష్ట్ర ప్రజలకు చాటుతాం' అన్నారు రేవంత్ రెడ్డి.

### మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు

గత ప్రభుత్వం రూ.1 లక్ష రైతు రుణమాఫీ అని ప్రకటించి నాలుగు వాయిదాలలో అన్నదాతలకు నగదు ఇచ్చారు. కానీ వడ్డీల భారం పెరగడంతో పాటు వ్యవసాయం చేయడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రైతుల కష్టాలు తెలిసిన ప్రభుత్వం కనుకనే తాము ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. రైతు భరోసా పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తాం, ఓ నివేదిక తయారు చేయడానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో అతి ముఖ్యమైన హామీ రూ. 2 లక్షల రుణమాఫీ. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇస్తామని కాంగ్రెస్ తెలిపింది. అయితే అధికారం చేపట్టిన తర్వాత సరిపడా నిధులు లేక రుణమాఫీ అమలు ప్రక్రియను ప్రారంభించలేదు. అలాగే లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇది మరింత ఆలస్యమైంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ మాటను నిలబెట్టుకునే దిశగా కార్యచరణ చేపడుతున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఎలక్షన్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కూడిన కమిటీ ఏర్పాటు చేసినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. జులై 15వ తేదీలోపు నివేదిక తయారుచేసి, బడ్జెట్ లో ఇది కలిపి నిబంధనలకు అనుగుణంగా అందరికీ అందజేయాలని భావిస్తున్నట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేగా జగన్ ప్రమాణం

ముందుకు సాగారు. అనంతరం ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి జగన్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం చేసిన అనంతరం జగన్ సభ నుంచి ఛాంబర్‌కు వెళ్లిపోయారు.

ప్రమాణ స్వీకారం సందర్భంగా జగన్ అసెంబ్లీ వెనుక గేటు నుంచి ప్రాంగణంలోకి వచ్చారు. సీఎంగా ఉన్నప్పుడు జగన్ సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి మందడం మీదుగా నేరుగా సభకు వచ్చేవారు. అయితే అమరావతి రైతులు నిరసన తెలిపే అవకాశం ఉందని భావించిన జగన్ వేరే మార్గంలో సభకు వచ్చినట్లు తెలుస్తోంది. సమయం కంటే ముందుగానే అసెంబ్లీ ప్రాంగణంలోకి వచ్చినా ఆయన లోపలికి వెళ్లేందుకు ఆసక్తి చూపలేదు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల తర్వాత, తన ప్రమాణ స్వీకార సమయం వచ్చినపుడే సభలోకి వెళ్లారు.

# డిప్యూటీ సీఎం ఆన్ ఫైర్

డయేరియాకు కారణమయ్యాయన్నారు. ఇక వేసవి కాలం నుంచి వర్షాకాలానికి మారుతున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు డయేరియా నియంత్రణపై అవగాహన కల్పించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించిన ఏపీ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. మరోవైపు డయేరియా విషయంలో నిర్లక్ష్యం వద్దని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో డయేరియా కేసులు నమోదు కావటంపై మంత్రి ఆరా తీశారు. ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. మంత్రి ఆదేశాలతో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి, వైద్యాధికారులు ఆయా ప్రాంతాలను గురువారం రాత్రి సందర్శించారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు విరోచనాలతో బాధపడుతూ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న వారు క్షేమంగా ఉన్నారని అధికారులు తెలిపారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య కూడా డయేరియా ప్రబలిన ప్రాంతాల్ని గురువారం రాత్రి సందర్శించారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్సను అందించాలని ఆదేశించారు.

# కవితకు లభించని ఊరట

తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు గురువారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేయగా శుక్రవారం ఢిల్లీ హైకోర్టు ఆ బెయిల్‌పై స్టే విధించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు విచారణలో భాగంగా తీహార్ జైలు అధికారులు ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరుపరిచారు. ఇక ఈ కేసులో కల్వకుంట్ల కవిత మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మార్చి 15 వ తేదీన హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సోదాలు నిర్వహించారు. కొన్ని గంటల పాటు తనిఖీలు కొనసాగిన తర్వాత చివరికి కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారు. కొన్ని రోజుల పాటు ఈడీ కస్టడీలో కల్వకుంట్ల కవితను ఉంచి విచారణ జరిపారు. ఆ తర్వాత ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలతో తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఆ తర్వాత ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత సీబీఐ అధికారులు ఏప్రిల్ 11 వ తేదీన మళ్లీ కవితను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే అప్పటి నుంచి పలుమార్లు కవిత కస్టడీని పొడగించిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తాజాగా మరోసారి అదే నిర్ణయం తీసుకుంది. జులై 7 వ తేదీ వరకు కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# సింగరేణికి బొగ్గు గనుల బాధ్యత ఎవరిది.?

హైదరాబాద్ లో నిర్వహించారు. బొగ్గు రంగంలో పారదర్శకత, పోటీతత్వం, స్థిరత్వాన్ని పెంపొందించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. ఈ కార్యక్రమానికి హాజరైన భట్టి విక్రమార్క సింగరేణి బొగ్గు గనుల అంశాన్ని ప్రస్తావించారు.

### సింగేరణికి బొగ్గు గనులు కేటాయించాలన్న భట్టి విక్రమార్క

బొగ్గు గనుల వేలం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి కొత్త గనులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వ పాలనలో కొయ్యగూడెం, సత్తుపల్లిలోని 6 కోల్ బ్లాకులను ను సింగరేణికి కేటాయిస్తే అనువుగా ఉంటుందని అన్నారు. ఈ విషయమై కిషన్ రెడ్డి ప్రధాని మోదీని ఒప్పించాలని భట్టి కోరారు. అవసరమైతే ప్రధానితో మాట్లాడేందుకు తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక బొగ్గు గనుల వేలంలో సింగరేణికి రిజర్వేషన్ కల్పించాలని భట్టి కోరారు. ఈ అంశంపై కిషన్ రెడ్డికి భట్టి వినతి పత్రం కూడా సమర్పించారు.

### సింగరేణిని మరింత అభివృద్ధి చేస్తామన్న కిషన్ రెడ్డి

బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి లాభం పొందేలా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. త్వరలో ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడుతామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కోరిన అంశాలపై చర్చిస్తామన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని వేలం చేపట్టినట్లు తెలిపారు. ఆదాయం కోసమే బొగ్గు గనులను వేలం వేయడం లేదని వివరణ ఇచ్చారు.

### సింగరేణి పరిధిలోని శ్రావణ పల్లి బొగ్గు బ్లాక్ వేలం

సింగరేణి ఏరియా పరిధిలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకు ను వేలం వేస్తున్నారు. శ్రావణపల్లి బ్లాకులో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలున్నట్టు గతంలో సింగరేణి నిర్వహించిన భూగర్భ సర్వేలో తేలింది. సింగరేణి ఏరియాలో ఉన్న ఈ బొగ్గు బ్లాకును వేలం వేయకుండా, నేరుగా సింగరేణికే కేటాయించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిమాండ్ చేసినా.. కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కేంద్రం ఇంతకుముందు పలు దఫాలుగా సింగరేణి ఏరియాలోని కల్యాణఖని, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి బొగ్గుబ్లాకులకు వేలం నిర్వహించింది. అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు ఆ వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. వేలంలో పాల్గొనలేదు. పాల్గొనకుండా అడ్డుకోవడం ద్వారా సింగరేణి సంస్థకు అపార నష్టం కలిగించిందని అప్పటి ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు చేస్తోంది. మొత్తంగా సింగరేణి బొగ్గు గనుల రాజకీయం తెలంగాణలో ముందు ముందు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తెలంగాణలో 'మహిళా శక్తి క్యాంటీన్లు' ప్రారంభం

మహిళా శక్తి క్యాంటీన్లను కూడా ఏర్పాటు చేయాలన్న సంచలన నిర్ణయం తీసుకుంది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ నిర్ణయంపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన సర్కారు శుక్రవారం (జూన్ 21న) తెలంగాణ సచివాలయంలో రెండు మహిళా శక్తి క్యాంటీన్లకు ప్రారంభించింది కూడా. పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో పాటు సీఎస్ శాంతికుమారి ఈ మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్‌గా ఎదగాలని, దేశానికే ఆదర్శంగా నిలవాలని మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి ఆకాంక్షించారు. ప్రతి ఇంటి అమ్మచేతి వంటలా మహిళా శక్తి క్యాంటిన్లు నాణ్యతకు మారుపేరుగా నిలవాలని పల్లె రుచులు, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సాంప్రదాయ ఆహార పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని అన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో 151 మహిళా శక్తి క్యాంటిన్లు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు.

స్థానికంగా లభ్యమయ్యే వనరులు, వస్తువుల ఆధారంగా.. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ రూపొందించి రానున్న ఐదేళ్లలో మహిళ సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తామని సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళా స్వయంసహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు బిజినెస్ మోడల్స్ ను గుర్తించిందన్నారు. వాటిలో ప్రధానమైన ఆధార్ కేంద్రాలు, మీ%-% సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలకు ప్రభుత్వం అన్నిరకాల ప్రోత్సాహకాలు అందించడంతో పాటు, వడ్డీలేని రుణ సౌకర్యం కూడా కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్టాండ్‌లు, పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ప్రకటించారు. రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాంటీన్?ల నిర్వహణను గ్రామాల్లోని మహిళా సంఘాలకు అప్పగించనున్నారు. క్యాంటీన్ నిర్వహణపై మహిళా సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ఈ క్యాంటీన్లతో మహిళా సంఘాలకు ఆర్థిక బలోపేతానికి మంచి రోజులు వచ్చినట్టు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం

ముఖ్యమంత్రి రేవంత్ ఆహ్వానం పట్ల పోచారం శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో సీనియర్ నేతగా ఉన్న శ్రీనివాస్రెడ్డి, కుమారుడు భాస్కర్రెడ్డితో కలిసి హస్తం గూటికి చేరడంతో కేసీఆర్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సంక్షేమానికి పోచారం ఎన్నో సేవలు అందించారని చెప్పారు. పోచారం సలహాలు, సూచనలు తీసుకునేందుకు వచ్చామని చెప్పారు. పోచారం సూచనలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్రెడ్డికి సముచిత గౌరవం కల్పిస్తామని సీఎం రేవంత్ హామీ ఇవ్వడం గమనార్హం. రైతు రుణమాఫీ విధివిధానాలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నామని సీఎం రేవంత్ చెప్పారు. జామాబాద్జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు పోచారం సహకారం తీసుకుంటామన్నారు. రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకునిపోతామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. మరోవైపు, బీఆర్ఎస్ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోచారం ఇంట్లో సీఎం రేవంత్‌ఉండగానే ఇంటి బయట బీఆర్ఎస్నేతలు నిరసనలకు దిగారు. పోచారం నివాసం వద్ద బాల్క సుమన్, బీఆర్ఎస్నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్నేతల మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో బాల్క సుమన్, బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడ్నుంచి తరలించారు.

# మంథనిలో ఘనంగా వట సావిత్రి పౌర్ణమి వ్రతం

### - ఈ వ్రత మహత్యం ఎంతో మహిమాన్వితము



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలో శుక్రవారం జ్యేష్ట శుద్ధ పౌర్ణమి రోజున ముత్తైదువలు వట సావిత్రి పౌర్ణమి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతము ఆచరించిన వారికి ఏడు జన్మల వరకు అంతా శుభం జరుగుతుందని వ్రత మహత్యంలో తెలుపబడింది. ఈ వ్రతము మర్రిచెట్టు వట వృక్షము కింద సావిత్రి, సత్యవంతుని ప్రతిమలతో పాటు గొడ్డలి ప్రతిమను సైతం వటవృక్షం వద్ద ఉంచి భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈ వ్రతమును జ్యేష్ట శుద్ధ త్రయోదశి నుండి పౌర్ణమి వరకు మూడు రోజులపాటు ఆచరిస్తారు. ఈ వ్రతమును ఆచరించిన వారు విన్నవారు అష్టాదశ పురాణములు విన్న ఫలమును పొందుతారని శాస్త్రాల్లో చెప్పబడింది. తెల్లటి దారమును వట వృక్షము చుట్టూ చుట్టి వ్రతమును ప్రారంభిస్తారు. ఈ వ్రతమును ప్రముఖ గ్రామ పురోహితులు చిలప్పగారి విస్సు అయ్యగారు శాస్త్రవేత్తంగా నిర్వహించారు.

**ఈ వ్రత మహత్యము :** పూర్వం జ్ఞానవంతుడు, ధార్మికుడు, వేద వేదాంగ పారంగతుడు, మహావీరుడైన అశ్వపతి మహారాజు సంతానలేనితో బాధపడుతూ సతీ సమేతంగా జగన్మాత అయిన సావిత్రి దేవి అనుగ్రహానికై తపస్సు చేస్తారు. వీరు ఇరువురి తపస్సుకు మెచ్చిన సావిత్రి దేవి ఏమి వరమును కావాలని కోరగా సంతానలేమితో బాధపడుతున్న మాకు పుత్ర యోగాన్ని కలిగించాలని వేడుకున్నారు. అప్పుడు సావిత్రి మాత వారికి ఒక గుణవంతురాలైన పుత్రికను ప్రసాదించింది. ఆ పుత్రికకు సావిత్రిగా నామకరణం చేశారు. ఆ పుత్రికకు యుక్త వయసు వచ్చేసరికి వివాహము చేయవలనని నిశ్చయించగా ఆమె సత్యవంతుడు అనే యువకుల్ని వివాహం ఆడుతానని తెలుపగా, అతడు ఒక సంవత్సరం తర్వాత మరణిస్తాడని నారద ముని తెలుపుతారు. అయినా అతనిని వివాహం ఆడతానని తెలుపగా తల్లిదండ్రులు అంగీకరించి వివాహం జరిపిస్తారు. సంవత్సరం తర్వాత సత్యవంతుడు మరణించగా యమధర్మరాజు ను జయించి, సత్యవంతునికి ప్రాణబిక్ష ప్రసాదింప చేస్తుంది. ఈ ఈ సందర్భంలో ఆమె యువధర్మరాజు వద్ద ఆమె మూడు కోరికలు కోరగా ఒకటి తన అత్త మామలైన గుడ్డివారికి కంటి చూపు ప్రసాదించాలని, అలాగే తన తల్లిదండ్రులకు ముగ్గురు పుత్రులను ప్రసాదించాలని ఆమె యమ ధర్మరాజును కోరగా అందుకు అంగీకరిస్తాడు. తగనంతరం మూడో కోరికగా తనకు సంతాన ప్రాప్తి కలగాలని వేడుకోగా తథాస్తు అంటూ దీవించి, ఒక మామిడి పండును ఇచ్చి ఇది వ్రత వృక్షం కింద కూర్చొని ఆ పండు యొక్క రసాన్ని సత్యవంతుని నోట్లో పిండమని ఆజ్ఞాపిస్తాడు. అప్పుడు సత్యవంతుడు లేచి భార్య సావిత్రితో జీవిస్తూ నూరు గురు కుమారులకు జన్మనిస్తారు. వటవృక్షం కింద సత్యవంతుని ప్రాణము తిరిగి వచ్చినందువలన మర్రిచెట్టు వ్రతం కింద ఈ వ్రతమును జ్యేష్ట శుద్ధ పౌర్ణమి రోజున భక్తిశ్రద్ధలతో ఆచరిస్తే అన్ని విధాలుగా శుభం జరుగుతుందనిపురాణాల్లో చెప్పబడింది.

# భద్రాద్రిలో శ్రీరామకల్యాణమా? లక్ష్మీనారాయణుల కల్యాణమా?

**ఖమ్మం :** రాముడా? నారాయణుడా? దశాబ్ద కాలంగా రాములోరి క్షేత్రం భద్రాచలంలో ఇదే చర్చ జరుగుతోంది. తెగని వివాదంపై హైకోర్టును ఆశ్రయించారు రామ భక్తులు. కోర్టు వేసిన ఐదుగురి సభ్యుల కమిటీ రెండు రోజుల పాటు అర్చకులు, పండితుల అభిప్రాయాలు సేకరిస్తోంది. తర్వాత కోర్టుకు రిపోర్టు సమర్పించనుంది. ఇంతకీ భద్రాద్రిలో ఈ పంచాయితీ ఎందుకు?దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం క్షేత్రంలో దశాబ్దకాలంగా రామనారాయణపై వివాదం కొనసాగుతోంది. సీతారామచంద్రస్వామి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల తరుణంలో చర్చ తెరమీదకు వస్తుంది. భద్రాద్రిలో జరిగేది శ్రీరామకల్యాణమా లేక లక్ష్మీనారాయణుల కల్యాణమా అంటూ కొంతమంది ప్రశ్నిస్తుండటం చర్చకు దారి తీస్తోంది. దశాబ్ద కాలంలో ఎన్నోసార్లు ఈ విషయం శ్రీరామనవమి ముందు తెరపైకి రావటం, తర్వాత తెరమరుగు కావటం ఏటా జరుగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వమే ఈ విషయంపై జోక్యం చేసుకోవాలని ఆధ్యాత్మికవేత్తలు, పీఠాధిపతులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం దొరకలేదు. దీంతో కొంతమంది భక్తులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఐదుగురి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సభ్యులు భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవాలయంలో రెండు రోజుల పాటు విచారణ చేపట్టారు. రామనారాయణ అంశం ఆలయ వైదికులకు, భక్తులకు ఎన్నో సవాళ్లు విసురుతోంది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవంలో రామనారాయణ అనే మాటను వైదిక బృందం ఉపయోగిస్తోంది. కొన్ని వర్గాలు దీన్ని తప్పు పడుతున్నాయి. కొన్నేళ్లుగా ఈ వివాదాల తాకిడి రాజుకుంటూనే ఉండగా తమదే సరైన పద్ధతి అని ఇరుపక్షాలు చెప్పుకుంటున్నాయి. గతంలో పలు సంచలన విషయాలను ప్రస్తావిస్తూ గుంటూరు జిల్లా ఆరేపల్లి అగ్రహారానికి చెందిన డా.అన్నదానం చిదంబరశాస్త్రి రాసిన భద్రాద్రీశునకు జరుగుతున్న ఘోరాపచారం అనే పుస్తకం దుమారాన్నే రేపింది. రామాలయ సిబ్బంది ఈ పుస్తకంలోని అంశాలను ఖండించారుతెలంగాణ రాముడి వైభవం తగ్గించేందుకు జరుగుతున్న కుట్రలో భాగంగానే రామనారాయణ వివాదాన్ని తెరమీదకు తీసుకొస్తున్నారనే వాదన ఉంది. గతంలో ఎన్నో చర్చా వేదికల్లో కూడా వివరించి ప్రభుత్వానికి కూడా నివేదిక సమర్పించామని మాజీ ప్రధానార్చకులు కోటి కృష్ణమాచార్యులు చెబుతున్నారు. ప్రతి ఆలయానికి కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయని.. లేనిపోని అంశాల తెరమీదకు తేవొద్దంటున్నారు. ఆలయ సంప్రదాయ అంశంపై 1999 నుంచే కొంతమంది కుట్రలు చేసి వివిధ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చారని పలువురు అర్చకులు అంటున్నారు. స్వామివారి కల్యాణం వైష్ణవ సంప్రదాయం ప్రకారం జరుగుతుందని నాటి కమిషనర్‌కు వివరించామని చెబుతున్నారు. 2000 సంవత్సరంలో కల్యాణం గురించి అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చిందని, భద్రాచలం అర్చకులు పాటిస్తున్న సంప్రదాయాలే కొనసాగుతాయని హైకోర్టు కూడా గతంలో స్పష్టం చేసిందని గుర్తుచేస్తున్నారు. ఆ తీర్పుతో భంగపడ్డ కొందరు అప్పటినుంచి కుట్రలకు తెరలేపారని మండిపడుతున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో.. రాముడా రామ నారాయణుడా అనేదానిపై దశాబ్ద కాలానికిపైగా కొనసాగుతోన్న వివాదం ఇప్పటికైనా కొలిక్కి వస్తుందా అన్న చర్చ ఉంది. హైకోర్టు కమిటీ వైదిక సిబ్బంది, వేద పండితుల అభిప్రాయ సేకరణతో పాటు వివాదానికి కారణాలను వీడియో రికార్డు ద్వారా సేకరిస్తుంది. తర్వాత కమిటీ సభ్యులు రాముడా.. రామనారాయణుడా అనే అంశంపై స్పష్టత కోసం వీడియోలు, అభిప్రాయాలను కోర్టుకు సమర్పించనున్నారు. దీనిపై ఫైనల్‌గా హైకోర్టు తీర్పు ఇచ్చే అవకాశం ఉంది.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో గులాబీ వాటం

**మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ఒక్కొక్కటిగా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. గతంలో పనిచేసిన ఓ అధికారి, తమ కార్యాలయ సిబ్బందితో కలిసి లక్షల్లో అవినీతికి పాల్పడ్డట్లు ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఏకంగా సీఎం కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్ వద్దకు అవినీతి భాగోతం తీసుకెళ్లడంతో రహస్య విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కోక్క ఇళ్లు అక్రమంగా కేటాయింపునకు సుమారు రూ.3 లక్షల నుంచి రూ.6లక్షలు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు? 'డబ్బుల్' బెడ్ రూం ఇళ్లలా మారాయి. ఇళ్ల పంపిణీ అంశంలో నిర్దిష్టమైన ప్రణాళిక అవలంబించకపోవడంతో అధికారుల అవినీతికి ఆసరాగా మారింది. నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో ఒక్కో ప్రాంతానికి ఒక్కో రేటు ఫిక్స్ చేసి మరీ అమాయక ప్రజలను దోచుకున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా కేటాయించిన ఒక్కో ఇంటికి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని ప్రభుత్వానికి ఫిర్యాదుల వెల్లువెత్తుతున్నాయి. మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇందులో దివిటిపల్లి, వీరన్నపేట, మౌలాలిగుట్ట, ఏనుగొండ, క్రిస్టియన్ పల్లి ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపులు చేశారు. అయితే పంపిణీ విషయంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు గత కొన్ని రోజులుగా బలంగా వినిపిస్తున్నాయి. పలువురు దరఖాస్తుదారుల వద్ద డబ్బులు తీసుకొని అధికారులు ఇళ్లు కేటాయించారని ఇప్పటికే ఫిర్యాదులు సైతం అందాయి. ఇందులో నాటి మహబూబ్ నగర్ అర్బన్ తహసిల్దార్, ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది మధ్యవర్తిని ఏర్పాటు చేసుకొని ప్రధాన పాత్ర పోషించారని బాధితులు చెబుతున్నారుఇక దివిటిపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలకు ధర ఎక్కువగా నిర్ణయించారు. ఇక్కడ ఇళ్లు అక్రమంగా కేటాయించాలంటే సుమారు రూ.5లక్షల వరకు వసూలు చేశారని బాధితులు చెబుతున్నారు. వీరన్నపేటలో రూ.4లక్షలు, మౌలాలిగుట్టలో రూ.3లక్షలు.. ఇలా ఒక్కో ప్రాంతానికి ఒక్కో ధర ఫిక్స్ చేసి కోరిన చోట్ల ఇళ్ల కేటాయింపులు చేశారని వార్తలు గుప్పుమంటున్నాయి.



# కల్కి ప్రమోషన్స్ జోరు

## తాజాగా కైరా పాత్ర విడుదల

'కల్కి 2898 ఏడి' విడుదల సమయం సమీపిస్తుండడంతో చిత్రబృందం ప్రచారాన్ని వేగవంతం చేసింది. ఓవైపు వేడుకలు నిర్వహిస్తూ మరోవైపు.. సినిమాలో కీలక పాత్రలు పోషించిన వారి లుక్స్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటోంది. ఈ క్రమంలోనే 'ది లక్కీ రెబల్' అంటూ కైరా క్యారెక్టర్ ప్లే చేసిన నటిని గురువారం సాయంత్రం ప్రత్యేకంగా పరిచయం చేసింది. దీంతో, ఆమె గురించి తెలుసుకునేందుకు చాలామంది నెట్టింట తెగ వెతికేస్తున్నారు. ఈ మలయాళ నటి 'కల్కి'లోని ఓ పాత్రకు ఎంపికైనట్టు చాలా తక్కువమందికి తెలుసు. తాజా పోస్టర్‌తో ఆమె పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె.. అన్నా బెన్. కొచ్చికి చెందిన బెన్ అక్కడే 'ఫ్యాషన్ అండ్ అపెరల్ డిజైనింగ్'లో పట్టా పొందారు. తన తండ్రి స్క్రీన్ రైటర్ బెన్నీ పి. నాయరాంబలం. మలయాళంతోపాటు తమిళ్ చిత్ర పరిశ్రమలో పనిచేశారాయన. సినీ నేపథ్య కుటుంబం కావడంతో అన్నాకు బాల్యంలోనే నటనపై ఆసక్తి కలిగింది. చదువు పూర్తయిన అనంతరం.. మలయాళ సినిమా 'కుంబలంగి నైట్స్' (2019)తో తెరంగేట్రం చేశారు. ఉత్తమ పరిచయ నటిగా 'సైమా', 'కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్' సహా పలు పురస్కారాలు అందుకున్నారు. కమర్షియల్‌గానూ ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. చేసింది తక్కువ సినిమాలే అయినా అన్నింటిలోనూ తనదైన ముద్ర వేసుకొంది. ప్రతీ సినిమాకి ఏదో ఒక అవార్డు సొంతం చేసుకోవడం ఆమెకు అలవాటుగా మారింది. ఈ బ్యూటీ నటించిన 'కొట్టుక్కాళి' చిత్రం 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమవడం విశేషం. ఆమె నటించిన తొలి తమిళ్ సినిమా ఇదే. ఇప్పుడు 'కల్కి'తో తెలుగు ఆడియన్స్‌ను నేరుగా పలకరించనున్నారు. 'దర్శకుడు నాగ్ అశ్విన్ 'కల్కి' గురించి చెప్పగానే ఎంతో ఆనందించా. ఇప్పటివరకూ నేను సైన్స్ ఫిక్షన్ సినిమా చేయలేదు. ఆ డ్రీమ్ 'కల్కి'తో నెరవేరింది. ప్రభాస్ , అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి ప్రతిభావంతులతో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకం. ఇందులో నేను పోషించిన పాత్ర చిన్నదే అయినా ప్రేక్షకులపై మంచి ప్రభావం చూపుతుందని ఓ ఇంటర్వ్యూలో ఆశాభావం వ్యక్తంచేశారు.

# అమితాబ్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న నటుడు: అశ్వినీదత్



బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌ను మించినవారు లేదంటూ ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ (ంబలిజీనితి ఆబీబిబి) ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'కల్కి' ఈవెంట్‌లో ఆ అగ్ర నటుడు చేసిన పనికి తాను ఆశ్చర్యపోయానన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రీ రిలీజ్ ఈవెంట్ ముంబయిలో ఇటీవల జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేదికపై అమితాబ్ మాట్లాడుతూ.. ఇలాంటి వినయపూర్వకమైన వ్యక్తిని తన కెరీర్‌లో ఎన్నడూ చూడలేదంటూ అశ్వనీదత్‌ను కొనియాడారు. నిర్మాతగా 50 ఏళ్లుగా రాణిస్తున్నారంటూ బాలీవుడ్ మీడియాకు గొప్పగా చెప్పారు. అనంతరం అమితాబ్.. అశ్వనీదత్ పాదాలు తాకి ఆశీస్సులు తీసుకునే ప్రయత్నం చేశారు. దీనిపై స్పందించిన ప్రొడ్యూసర్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'కల్కి' వేడుకలో ఎన్నడూ ఊహించనిది జరిగింది. అమితాబ్ చేసిన దానికి నేను ఆశ్చర్యపోయా. అయోమయానికి గురయ్యా. వెంటనే తేరుకొని ఆయన పాదాలను నేనూ తాకే ప్రయత్నం చేశా. జీవితంలో కొన్ని క్షణాలు ఎంతో అపురూపమైనవి. అలాంటి మధుర జ్ఞాపకాలను ఆ ఈవెంట్ అందించింది. అమితాబ్.. ఇండియన్ సినిమా యోధుడు, ఓ లెజెండ్. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఉన్న ఆయనకు సెల్యూట్ చేస్తున్నా' అని పేర్కొన్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ మూవీని అశ్వనీదత్ నిర్మించారు. అమితాబ్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, రాజేంద్ర ప్రసాద్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈనెల 27న ప్రేక్షకుల

# కల్కి చిత్రానికి సెన్సార్ పూర్తి

## - మూవీ రన్‌టైమ్ 180 నిముషాలు




ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పడుకోణె, దిషా పటాని లాంటి నటీనటులు నటించిన 'కల్కి 2898 ఏడి' సినిమా ఈనెల 27న విడుదలవుతున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ ఈ సినిమాకి దర్శకుడు. ఇది ఒక సైన్స్ ఫిక్షన్ కథ అని ముందే చెప్పారు. ద్వాపర యుగం అయిన తరువాత, కలియుగం తరువాత కొన్ని సంవత్సరాలు ఇలా మూడు ప్రదేశాల్లో జరిగియే కథలు చూపించటానికి ప్రయత్నం చేశారు దర్శకుడు. వాటికే కాంప్లెక్స్, కాశీ, శంబాలా అని ఇలా మూడు పేర్లు పెట్టి ఈ మూడు పట్టణాల్లో జరిగే సంఘటనలు చూపించినట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా సెన్సారు కార్యక్రమాలు హైదరాబాదులో పూర్తయ్యాయి అని తెలుస్తోంది. ఈ సినిమాకి ముందుగా వాయిస్ ఓవర్ లో డిస్క్రిమినేషన్ ఇవ్వవలసిందిగా సెన్సారు సభ్యులు కోరినట్టుగా తెలిసింది. ఈ సినిమా కల్పిత కథ అని సెన్సారు సభ్యులు వెయ్యమన్నారు అని తెలిసింది. అలాగే ఈ కథలో సినిమా కోసం సినిమా లిబర్టీ తీసుకున్నారని, అంతేకానీ ఏ మతాన్ని కించపరచాలని ఉద్దేశం తమకి లేదని కూడా వెయ్యమన్నట్టుగా సినిమా చూసిన సెన్సార్ సభ్యులు చెప్పినట్టుగా తెలిసింది. అలాగే ఎక్కువగా కట్స్ ఏమీ లేకుండానే ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్టుగా తెలిసింది. సర్టిఫికెట్ లో ఈ సినిమా నిడివి 180 నిమిషాల 56 సెకండ్స్ వున్నట్టుగా తెలిసింది. 180 నిముషాలు అంటే మూడు గంటల పాటు ఈ సినిమా ఉంటుంది.ఇది ప్రభాస్ సినిమాలు అన్నిటికన్నా చాలా ఎక్కువ నిడివి వున్న సినిమా అని తెలుస్తోంది. ప్రభాస్ ముందు సినిమా 'ఆదిపురుష్' నిడివి 179 నిముషాలు ఉంటే, ప్రభాస్ ఇంకో సినిమా 'సలార్' సినిమా నిడివి 175 నిముషాలు ఉంటుంది. ఇంకో సినిమా 'సాహో' కూడా 171 నిముషాల నిడివి వుంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి', 'బాహుబలి 2' సినిమాలు కూడా వరసగా 159, 168 నిముషాల నిడివి ఉంటుంది. ఇప్పుడు వచ్చిన 'కల్కి 2898ఏడి' ఇప్పటివరకు విడుదలైన ప్రభాస్ సినిమాలలో ఎక్కువ నిడివి కలిగిన చిత్రంగా వుంది.



# శృతికి చిర్రెత్తించిన నెటిజన్ ప్రశ్న

ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నపై నటి శ్రుతి హాసన్ అసహనం వ్యక్తంచేశారు. 'మాలా ఉండేందుకు ప్రయత్నించకండి' అంటూ సదరు వ్యక్తికి సూచించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శ్రుతి తన సినిమాల విశేషాలతోపాటు అప్పుడప్పుడు అభిమానులు, నెటిజన్లతో ముచ్చటిస్తుంటారనే సంగతి తెలిసిందే. 'సౌత్ ఇండియన్ యాసలో ఏదైనా చెప్పండి' అంటూ సదరు నెటిజన్ కోరగా ఆమె స్పందించారు.ఓకే.. ఇలాంటి వివక్షలే వద్దు. మీరు మమ్మల్ని చూసి ఇడ్లీ, సాంబార్ అని అనడం సరైంది కాదు. మీరు మమ్మల్ని అనుకరించలేరు. మాలాగా ఉండేందుకు ప్రయత్నించొద్దని అన్నారు. బాలీవుడ్ నటులు.. దక్షిణాది నటులను చిన్నచూపు చూస్తుంటారని, దాన్ని దృష్టిలోపెట్టుకుని ఆమె ఇలా సమాధానం ఇచ్చారేమోనని పలువురు అభిమానులు అభిప్రాయం వ్యక్తంచేశారు. పలు సినీ వెబ్‌సైట్స్ సైతం ఈ కోణంలోనే కథనాలు రాశాయి. కొన్ని నెలల క్రితం జరిగిన ఓ పెళ్లి వేడుకలో బాలీవుడ్ హీరో ఒకరు.. దక్షిణాది హీరోను చులకనగా చూడడమే శ్రుతి అసహనానికి కారణమై ఉండొచ్చని పేర్కొన్నాయి.ఇటీవల తన రిలేషన్ స్టేటస్ గురించి తెలిపిన సంగతి తెలిసిందే. 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా?' అని సోషల్ మీడియా వేదికగా ఒకరు ప్రశ్నించగా తనకు ఆ తరహా ప్రశ్నలు నచ్చవంటూనే సింగిలే అని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నానన్నారు. సినిమాల విషయానికొస్తే.. 'డకాయిట్' , 'చెన్నై స్టోరీ'ల్లో నటిస్తున్నారు. 'సలార్' సీక్వెల్ 'సలార్ 2' లోనూ సందడి చేయనున్నారు.

## డాన్-3లో రణ్‌వీర్‌తో

# జతకట్టిన కియారా



గతేడాది 'సత్యప్రేమ్ కీ కథా' సినిమాతోనే సరిపెట్టుకున్న బాలీవుడ్ కథానాయిక కియారా అద్వాణీ.. ఈ ఏడాది ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో రావడానికి ముస్తాబవుతోంది. త్వరలో 'గేమ్ ఛేంజర్'తో ప్రేక్షకులను పలకరించనున్న ఈ భామ.. రణ్‌వీర్ సింగ్‌తో 'డాన్ 3' కోసం జతకట్టిన సంగతి తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఫర్హాన్ అక్తర్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే ఏడాదిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. పరిశ్రమకు పరిచయమవుతున్న ఈ నయా డాన్ పాత్రను మునుపెన్నడూ చూడని విధంగా తీర్చిదిద్దుతున్నారట. మొదటి షెడ్యూల్‌లో భాగంగా ఈ సినిమాకే కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'సింగమ్ అగైన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు రణ్‌వీర్‌సింగ్.

## ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా

# రజనీకాంత్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో 'కూలీ' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుండి ఒక చిన్న ప్రచార వీడియోని కూడా ఆమధ్య ఒకటి విడుదల చేశారు. అయితే తాజా సమాచారం ప్రకారం రజినీకాంత్ ఈ సినిమాలో ఎటువంటి పాత్ర చెయ్యబోతున్నారు అనే విషయంపై లీక్ అయింది. ఆ లీకైన సమాచారం ప్రకారం రజినీకాంత్ ఈ సినిమాలో ఒక ఎన్ కౌంటర్ స్పెషలిస్టు పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. ఆసక్తికరం ఏంటంటే రజినీకాంత్ ఇంకో సినిమా 'వెట్టయ్యాన్' లో కూడా పోలీసు పాత్రలోనే రజినీకాంత్ కనపడనున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే, రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ సినిమాలో మలయాళం సూపర్ స్టార్ ఫహాద్ ఫాజిల్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నారని తెలుస్తోంది. ఈ పాత్ర అనుకున్న వెంటనే ఫహాద్ అయితే బాగుంటారు అని అతనికి వెంటనే కథ చెప్పడం జరిగిందని, ఫహాద్ చెయ్యడానికి అంగీకరించారని తెలిసింది.

# పుట్టగొడుగుల్ల కన్వెన్షన్ హాళ్లు

- బిల్డింగ్లకు అనుమతి ఉండదు, పార్కింగ్ కు అసలే స్థలం ఉండదు
- ఎక్కడపడితే అక్కడ కట్టడం, కన్వెన్షన్ హాల్ పేరు పెట్టడం
- నగరంలో ఇష్ట రాజ్యాంగ కన్వెన్షన్ హాళ్లు, ఫంక్షన్ హాళ్లు చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు

(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)
9394334646




సీతాఫలమండి నుండి జామైఉస్మానియా వెళ్లే దారిలో అక్రమ కన్వెన్షన్ హాల్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అసలే అక్రమ నిర్మాణాలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే దానికి తోడు కన్వెన్షన్ హాళ్ల పేరుతో 100 గజాల స్థలలలో కూడా అక్రమ నిర్మాణాలు చేసి స్టిల్ట్ లో పార్కింగ్ కు వదలకుండా నిర్మాణం చేసి కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. నగరవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్న జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోజ్ మాత్రం ఇలాంటి అక్రమాలపై దృష్టి పెట్టకపోవడం విడ్డూరంగా మారింది.



జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న 30 సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్(సిసిపి), జోనల్ కమిషనర్లు అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు, జిహెచ్ఎంసి కమిషనర్ కు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదులు చేసిన, పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించడం లేదంటూ సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత అవినీతి జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఏదో ఒక రోజు బెంగళూరు నగరంగా హైదరాబాద్ పరిస్థితి మానక తప్పదని ఎందుకంటే ఎక్కడ చూడు అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా 5, 6 అంతస్తుల అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. శేర్లింగంపల్లి జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. అసలే ఫైనల్ డిస్టిక్ ఇంకేముంది అధికారులకు కాసుల పంట పండుతోంది. ఒక్కసారి ఏసీబీ అధికారులు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులపై దృష్టి సారిస్తే కానీ ఈ అక్రమ నిర్మాణాలు తగ్గకపోవచ్చు. ఎందుకంటే ఏసీపీల కనుసైగల్లోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయి అంటే అతిశయోక్తి కాదు.

## - అనుమతి లేని ఫంక్షన్ హాల్ ఎన్నో..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చాలావరకు ఫంక్షన్ హాల్ లకి అనుమతులు లేవు దానితో నిబంధనలకు విరుద్ధంగా ఉండడం వల్ల పార్కింగ్ కు స్థలం లేక రోడ్లపైనే పార్కింగ్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దానికి తోడు జిహెచ్ఎంసి అధికారులు నిర్మాణ సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు, డిప్యూటీ కమిషనర్లు కేవలం అక్రమ కన్వెన్షన్ హాళ్ల పై, అక్రమ ఫంక్షన్ హాల్ పై కేవలం ట్యాక్స్ వసూల్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. దానితో వాటికి ఫైర్ సేఫ్టీ ఉండదు, ట్రాఫిక్ పోలీసుల ఎన్వోసీ ఉండదు. అసలు ఏ పర్మిషన్ ఉండదు ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం నిద్ర మత్తు సారీ సారీ లంచాల మత్తు వీడడం లేదు.

## పత్తాలేని ఫైర్ సేఫ్టీ

ఏవైనా ప్రమాదాలు జరిగితే అధికారుల, ప్రజాప్రతినిధుల హడావుడి అంతా ఇంతా కాదు ఏదో చేసినట్లు ఎవరినో రక్షించినట్టు హడావుడి చేస్తారు. అక్రమాలు జరిగే సమయంలో అడ్డుకోరు కనీసం ప్రమాదం జరిగిన తర్వాత నైనా దీనికి బాధ్యులు ఎవరని చర్యలు తీసుకోరు. ఇదంతా ఎందుకు సికింద్రాబాద్ ప్రాంతమే దీనికి నిదర్శనం. నిత్యం నగరంలో జరిగే అగ్ని ప్రమాదాలకు జిహెచ్ఎంసి అధికారులే కారణం ఎందుకంటే అనుమతులు లేని సెల్లార్లు అనుమతులు లేని అంతస్తుల్లో అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తుంటే జిహెచ్ఎంసి అధికారులు లంచాలు తీసుకొని మౌనం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల బేగంపేట సర్కిల్ పరిధిలో రూబి హోటల్ కింద ప్రమాదం జరిగి సిబ్బంది మరణించిన సంగతి తెలిసిందే. దానితోపాటు కిమ్స్ హాస్పిటల్ వీధిలో అగ్ని ప్రమాదం జరిగి అనేక మంది చనిపోయారు. ఇంత జరిగిన అధికారులపై ఒక్క చర్య తీసుకున్న పాపాన పోలేదు. ఇలాంటి సంఘటనలు నగరంలో అనేకం జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు స్థానిక ఎమ్మెల్యేలు మాత్రం నిమ్మకు నిరేతనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల, పాలకుల కారణంగానే ఇలాంటి అక్రమాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## రహదారులపైనే అక్రమ కన్వెన్షన్లు

జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సర్కిళ్లలో ఇప్పుడు ఎక్కడ చూడు కొత్త కొత్త వ్యాపారాలు ప్రారంభమయ్యాయి. అయితే ఈ వ్యాపారాల వల్ల ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. ఎందుకంటే కన్వెన్షన్ హాళ్ల పేరుతో రహదారులపై పార్కింగ్ కు స్థలం వదలకుండా నిర్మాణం చేయడం వల్ల రహదారిపై వాహనాలు పెడుతూ ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. 100 గజాల నుండి ప్రారంభించి 500 గజాల లోపు ఎలాంటి అనుమతులు లేకుండా కన్వెన్షన్ హాల్స్, ఫంక్షన్ హాల్స్ పేర్లుతో ఎవరు పడితే వారు కన్వెన్షన్ హాళ్లు పేరు పెట్టి యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఈ కన్వెన్షన్ హాళ్లలో ఏవైనా కార్యక్రమాలు జరిగితే రోడ్డుపైననే పార్కింగ్ చేసి వెళ్లడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ లు ఎవరైనా అడ్డుకుంటే వాళ్లపై దాడులు ఇలా అక్రమ హాళ్ల వల్ల ప్రజలకు నిత్యం కీడే.

## ఫైర్ సేఫ్టీ, ట్రాఫిక్ అనుమతులు లేకుంటే సీజ్ చేయాలి

అక్రమ ఫంక్షన్ హాళ్లలో, అక్రమ కన్వెన్షన్ హాళ్ల తోపాటు అనుమతులు ఉన్న ఫంక్షన్ హాళ్ల లో ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, ట్రాఫిక్ పోలీసుల ఎన్ఓసి లేని వాటిని వెంటనే ప్రభుత్వం గుర్తించి వాటిని సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఏ వ్యాపారానైనా ప్రభుత్వం ప్రోత్సహించకూడదని అందులో అధికారులు ఇలాంటి అక్రమ వ్యాపారాల పట్ల కఠినంగా ఉండాలి. కానీ అధికారుల లంచాలతనంతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలుగుతున్న ఇప్పటివరకు అధికారులలో, పాలకులలో కనువిప్పు కలగకపోవడం ఏమైనా అంటే ప్రజాప్రతినిధుల పేరు చెప్పి తప్పించుకోవడం సర్వసాధారణంగా మారింది. ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి అక్రమ కన్వెన్షన్ హాలు అక్రమక ఫంక్షన్ హాల్ ల పై ఉక్కు పాదం మోపి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తారని ఆశిద్దాం.



# రహదారిపై అక్రమ నిర్మాణం, చర్యలేవి.?

- ఒక్క నోటీసు ఇస్తే సరిపోతుందా ఇదేనా చైన్ మెన్ డ్యూటీ
- రహదారులపైనే ఇలా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తే ఇక కాలనీలలో
- అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి




**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా దర్శనమిస్తున్నాయి. అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో ఇక చైన్ మెన్ లకు కాసుల వర్షం కురుస్తోంది. అందులో భాగంగా సీతాఫలమండి నుండి జామై ఉస్మానియా వెళ్లే దారిలో రహదారిపై అక్రమంగా వెలుస్తున్న ఈ భవనానికి ఇప్పటివరకు ఒక్క నోటీసు ఇచ్చారంటే అధికారుల నిర్లక్ష్యం ఎంత స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. స్థానిక ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకొని బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతోంది. టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుందామంటే కార్పొరేటర్ల షాడోలు రాజకీయం చేస్తూ అక్రమ నిర్మాణాదారులకు అండగా ఉంటూ అధికారులు చర్యలు తీసుకోకుండా రాజకీయ వత్తిడి చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. వాస్తవానికి సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఏసీపీ రజిత బాధ్యతలు చేపట్టిన నాటినుండి అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. అయితే ఆమెపై స్థానిక కార్పొరేటర్ల నుండి తీవ్ర వత్తిడి ఉంది అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే కార్పొరేటర్లు అధికారులు చర్యలు తీసుకోవద్దంటూ హుకుమ్ జారీ చేస్తున్నారు.

అదే కాకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఒకసారి కూల్చి వేయొద్దని అంటూ కార్పొరేటర్లు వాళ్ళ షాడోలు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారాన్న ఆరోపణలు ఉన్నాయి. మామూళ్లు ఇస్తే కూల్చివేయద్దంటూ ఇవ్వకుంటే కూల్చాలంటూ డబుల్ గేమ్లు ఆడడంతో అధికారులు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులపై సికింద్రాబాద్ నియోజకవర్గ కార్పొరేటర్ల వత్తిడి తీవ్రంగా ఉంది. కేవలం కార్పొరేటర్లే అనుకుంటే పొరపాటే ఒకపక్క కార్పొరేటర్లు మరోపక్క కార్పొరేటర్ల షాడోలు అధికారులకు ఫోన్లు చేసి దంకీలు ఇవ్వడం సికింద్రాబాద్ సర్కిల్ అధికారులకు తలనొప్పిగా మారింది వీళ్ళు చేసే ధంకీలు సమస్యల పైనలో అవినీతి, అక్రమాల పై కాదు అక్రమ నిర్మాణాలను కూల్చవద్దని వాటికి అండగా మేమున్నామంటూ చేస్తుంటారు.

ఎందుకంటే వాళ్లు ముందుగానే అక్రమ నిర్మాణాదారులతో ఆర్థిక ఒప్పందం చేసుకొని అధికారులను కీలుబొమ్మలుగా వాడుకుంటున్నారు. ఇటీవల సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఓ భవనం వద్ద కూల్చివేతలకు టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా వెళితే షాడో కార్పొరేటర్ ఫోన్ చేసి కూల్చవద్దంటూ అధికారులపై తీవ్రంగా రాజకీయ వత్తిడి తెచ్చారని అధికారులు తిరిగి వెళ్లిపోయారు.

ఇలా అధికారులపై పని పాట లేని షాడోలు వత్తిడి చేయడం సికింద్రాబాద్ సర్కిల్ కే పరిమితమైంది. అసలే షాడోలతో టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ ఉక్కిరిబిక్కిరి అవుతుంటే దానికి తోడు చైన్ మెన్ లా అవినీతి దందా అక్రమ నిర్మాణదారులతో వీళ్ళ మూలాకాత్ వల్ల అధికారులకు చెడ్డపేరు వస్తుంది. అక్రమ నిర్మాణ దగ్గర నుండి భారీగా వసూల్ చేసుకుని అధికారుల పేరు చెప్పి జేబుల్లో వేసుకుంటున్నారు చైన్ మెన్ లు. ఇప్పటికైన టౌన్ ప్లానింగ్ అధికారులు స్వేచ్ఛగా పనిచేసుకునే విధంగా సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అవకాశాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# రూ. 300 కోట్ల మైనింగ్ అక్రమాలు

## - మహిపాల్ రెడ్డిపై ఈడీ సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో జూన్ 20న జరిగిన సోదాలపై ఈడీ సంచలన ప్రకటన విడుదల చేసింది. గురువారం రోజున మహిపాల్ రెడ్డి ఇంటితో పాటు ఆయన సోదరుని నివాసంలో, వాళ్లకు సంబంధించిన కార్యాలయాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సోదాల నేపథ్యంలో ఈడీ అధికారులు సంచలన ప్రకటన విడుదల చేశారు. మైనింగ్ పేరుతో మహిపాల్ రెడ్డి, అతన సోదరుడు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారంటూ ఈడీ కీలక అభియోగం మోపారు. మనీలాండరింగ్, హవాలా నేపథ్యంలో మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించామని ఈడీ తెలిపింది. సంతోష్ స్యాండ్, సంతోష్ గ్రానైట్ కంపెనీల ద్వారా అక్రమాలకు పాల్పడినట్టు తెలిపారు. రూ.300 కోట్లలో మైనింగ్ అక్రమాలు జరిగినట్లు గుర్తించినట్టు ఈడీ పేర్కొంది. ప్రభుత్వానికి రూ.39 కోట్లు నష్టం చేకూర్చారన్నారు. బ్యాంక్ అకౌంట్లలో అక్రమ లావాదేవీలను గుర్తించినట్టు ఈడీ తెలిపింది. అక్రమ మార్గంలో సంపాంధించిన డబ్బు మొత్తాన్ని రియల్ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టినట్టుగా ఈడీ వివరించింది. సోదాల సందర్భంగా రూ.19 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతేకాకుండా.. బినామీ పేర్లతో లావీదేవీలను గుర్తించామని ఈడీ అధికారులు తెలిపారు. కొన్ని బ్యాంక్ లాకర్స్‌ను కూడా ఇంకా తెరవాల్సి ఉందన్నారు. మధుసూదన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డికి పలువురు బినామీలుగా ఉన్నారని సంచలన ఆరోపణలు చేసింది ఈడీ. సుదీర్ఘంగా సాగిన ఈ సోదాల్లో ఈడీ అధికారులు ఏమీ గుర్తించలేదని కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నారంటూ సోదాల తర్వాత మహిపాల్ రెడ్డి కామెంట్స్ చేశారు. ఒక్క రూపాయి కానీ, ఒక్క తులం బంగారం కానీ, ఎలాంటి పత్రాలు కానీ తీసుకెళ్లలేదని కేవలం కొన్ని జిరాక్స్ పేపర్లు మాత్రం పట్టుకెళ్లారంటూ మహిపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ కక్షతోనే జరిపిస్తున్నాయని.. మహిపాల్ రెడ్డి ఆరోపించారు. మరోవైపు మాజీ హరీశ్ రావు కూడా మహిపాల్ రెడ్డిని పరామర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను భయపెట్టేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు.

# పార్టీ మారబోతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.?

- జానా రెడ్డితో లక్ష్మారెడ్డి భేటీ
- బీఆర్ఎస్‌కు మరో షాక్ తప్పదా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమి తర్వాత నుంచి బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలు ఇతర పార్టీల్లో చేరుతున్నారు. మరికొందరు ఆ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలవడం చర్చనీయాంశంగా మారింది. జానారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన నివాసానికి వెళ్లిన బీఆర్ఎస్‌ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డితో కలిసి జానారెడ్డి ఇంటికి వెళ్లి భేటీ కావటంతో ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరుతారని చర్చ జరుగుతోంది. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో గెలుపొందటంతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కమలం గూటికి చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే బీజేపీ బలోపడుతుందని, ఆ పరిస్థితి రాకముందే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ నాయకత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

# రిక్షా కార్మికులకు నిత్యావసరాల వితరణ

## - పేదలను ఆదుకోవడం సామాజిక బాధ్యత



సత్తుపల్లి(ప్రశ్న న్యూస్) రోజుకు కోట్ల సంపాదన ఉన్న పెద్దలు సమాజంలో చాలామంది ఉన్నారు. పేదవాళ్లకు ఒక్క పూటకు వస్తు రూపేనా, నగదు రూపేనా సహాయం చేయలేని ఎంతోమంది దౌర్భాగ్యులు ఉన్న ఈ సమయంలో వృద్ధాప్యం వల్ల పని చేయలేని స్థితిలో ఇబ్బంది పడుతున్న నలుగురు రిక్షా కార్మికులకు సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ళ సుధారాణి నెలకు సరిపడా బియ్యం, సరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె రిక్షా కార్మికులకు నెలకు సరిపడా బియ్యం, సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయసు పైబడి పనిచేయలేని స్థితిలో ఉండి సరైన భుక్తి లేని వృద్ధకార్మికుల దుస్థితి చూడలేక నిత్యావసరాలు పంపిణీ చేసినట్టు ఆమె వివరించారు. మన దేశంలో దాదాపు 50 శాతం వరకు పేదలు ఉన్నారని వాళ్ళని ఉన్నవాళ్లు పెద్ద హృదయంతో ఆదుకొని కనీసం ఒక పూట భోజనం చేసే విధంగానైనా వాళ్లకు సహాయం చేయాలని సుధారాణి కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588